ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




బుధవారం 01 జూలై 2026 | సంపుటి: 28 సంచిక: 88
Wednesday 01 July 2026 | Vol.No 28 Issue No .88
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# తెలంగాణ రైతుల ఖాతాల్లో భరోసా నిధులు

- శిల్పకళావేదికగా రైతుభరోసా నిధులు విడుదల
- 44.28 లక్షల మంది రైతులఖాతాల్లో రూ.2,482 కోట్ల జమ
- మంత్రులతో కలసి నిధులను విడుదల చేసిన సిఎం రేవంత్






హైదరాబాద్,జూన్ 30 : తెలంగాణలో రైతు భరోసా నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. తొలి విడతలో రెండు ఎకరాల లోపు భూమి కలిగిన 44.28 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.2,482 కోట్లను నేరుగా జమ చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. శిల్పకళా వేదికగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులతో కలసి నిధులను విడుదల చేశారు. రైతుల పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. 30 నెలల ప్రజాపాలనలో రైతు తలెత్తుకునేలా పాలన అందిస్తున్నామని అన్నారు. వ్యవసాయం దండగ కాదని, పండుగగా భావించే పరిస్థితిని ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడే సమయానికి రాష్ట్ర అప్పు రూ.69 వేల కోట్లు ఉండగా, 2023 నాటికి అది రూ.8.11 లక్షల కోట్లకు చేరిందని అన్నారు. గత పదేళ్లలో దాదాపు మిగతా 2లో..

## రైతుల సమస్యలు తెలిసిన వారం

అందుకే వారికి అండగా నిలుస్తున్నాం
కట్టుకథలు చెబుతున్న వారిని నమ్మకండి
రైతులకు డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క పిలుపు



# భారత నూతన ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్

- పదవీ బాధ్యతలు స్వీకరించిన జనరల్ ధీరజ్



న్యూఢిల్లీ,జూన్30 : భారత సైన్యానికి నూతన అధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. దేశ 31వ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. జనరల్ ఉపేంద్ర ద్వివేది స్థానంలో.. కొత్త ఆర్మీ చీఫ్ కమాండ్ చేపట్టారు. ఆర్మోర్డ్ కార్ప్స్ విభాగం నుంచి ఆర్మీ చీఫ్ పదవిని అధిష్ఠించిన 7వ అధికారిగా ధీరజ్ సేథ్ రికార్డు సృష్టించారు. సౌత్ బ్లాక్ లాన్స్‌లో సైనిక సంప్రదాయాల మధ్య అధికారికంగా కొత్త ఆర్మీ చీఫ్ బాధ్యతలు స్వీకరించారు. 1986లో ఆర్మోర్డ్ కార్ప్స్‌లో కమిషన్డ్ అధికారిగా జనరల్ మిగతా 2లో..

# కావాలనే తెలంగాణపై బిజెపి కక్ష

## వరంగల్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

బీజేపీ నాయకులకు మంత్రి పొన్నం సవాల్

- ఎరువుల సరఫరాలో తీవ్ర నిర్లక్ష్యం
- బిజెపి, బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం



సిద్దిపేట,జూన్ 30 : తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేదు కాబట్టి ఉద్దేశపూర్వకంగా ఎరువుల సరఫరాలను తగ్గించి ఇబ్బందులు సృష్టిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎరువుల సరఫరా భారతీయ జనతా పార్టీ బాధ్యత అని చెప్పుకొచ్చారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ఎరువుల సకాలంలో విడుదల చేయడంలో ఇద్దరు కేంద్రమంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 17, 18 వార్డుల్లో కొనసాగుతున్న సర్ ఓటర్ సవరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశమన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తయారు చేసే ఎరువులతో పాటుగా తెలంగాణలో ఉన్న ఎరువుల ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని తెలంగాణ రాష్ట్రానికి మిగతా 2లో..

## ఆలయ భూ కేటాయింపుల్లో పారదర్శకత

- యాజమాన్య హక్కులు ఆలయాలకే ఉండాలి
- తిరుమల తరహా విధానం అధ్యయనం చేయండి
- అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం




హైదరాబాద్,జూన్ 30 : స్థలాలు ఎవరికి కేటాయించినప్పటికీ, ఆయా భూములపై పూర్తి యాజమాన్య హక్కులు మాత్రం ఆలయాలకే ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి, భూ కేటాయింపులపై ఉన్నతాధికారు లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ భూముల పరిరక్షణ, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన నిర్మాణాలపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగతా 2లో..

# దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

- మనం అభివృద్ధి చెందడమే కాదు..
- వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి
- గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




విశాఖపట్నం,జూన్ 30 : దేశ నిర్మాణంలో విద్యావంతులైన యువతదే అత్యంత కీలక భూమిక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని మిగతా 2లో..

## వైభవంగా గోదావరి పుష్కరాల ఏర్పాట్లు

ధర్మపురిలో పుష్కర ఘాట్లను పరిశీలించిన మంత్రి అడ్లూరి



జగిత్యాల,జూన్ 30 : గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వ్యాఖ్యానించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ధర్మపురిలోని పుష్కర ఘాట్లను మంత్రి అడ్లూరి పరిశీలించి మిగతా 2లో..

## కాంగ్రెస్ దిల్లీ దర్బార్‌కు ఏటీఎంగా తెలంగాణ

- బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శ



హైదరాబాద్,జూన్ 30 : కాంగ్రెస్ దిల్లీ దర్బార్‌కు తెలంగాణను ఏటీఎంగా మార్చారని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అధ్యక్షతన మల్కాజిగిరిలోని ఔషాపూర్ రాక్ ఎంక్లేవ్‌లో జరిగిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నితిన్ నబీన్ మాట్లాడారు. మోదీ మిగతా 2లో..

## 30 నెలల్లో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధుల ఎగవేత

- సభల పేరుతో నాటకాలు తప్ప రైతులకు చేసిందేమీ లేదు
- మరోమారు ఎక్స్ వేదికగా రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,జూన్ 30 : 30 నెలల పాలనలో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధులను ఎగ్గొటారని, పైగా సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. ఏకంగా నాలుగుసార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టారని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. మంగళవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై ఎక్స్ వేదికగా మాజీ మంత్రి విరుచుకుపడ్డారు. మీ 30 నెలల ముదనష్టపు మిగతా 2లో..

## అడుగడుగునా రైతులకు కాంగ్రెస్ మోసం

- పాలమూరు పరువు తీసేలా రేవంత్ వ్యవహారం
- బోనస్ హామీలు బోగస్‌గా మారాయి
- జడ్చర్ల సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు




మహబూబ్‌నగర్,జూన్ 30 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అడుగడుగునా రైతులను మోసం చేస్తూనే ఉందని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ముఖ్యమంత్రి ప్రవర్తన, ఆయన మాట్లాడే తీరు పాలమూరు జిల్లా పరువు తీసేలా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ నిర్వహిస్తున్నది ఆశీర్వాద సభ కాదని, అది ముమ్మాటికీ రైతు వంచన సభేనని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జడ్చర్లలో నిర్వహించిన మిగతా 2లో..

## కేంద్రమంత్రి బండికి ఊరట

- హుజూరాబాద్ ఉప ఎన్నికల కేసు కొట్టివేత



హైదరాబాద్,జూన్ 30 : హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో నమోదైన కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఊరట లభించింది. ఈ కేసును విచారించిన నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు మిగతా 2లో..

# మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ భేటీ

- తూర్పు కనుమలలో పులుల సంరక్షణపై చర్చ,
- రెండు ఆడపులులను ఇచ్చేందుకు సిఎం అంగీకారం



ముంబయి,జూన్30 : మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై నేతలు చర్చించారు. ముంబయిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ, మిగతా 2లో..

## ఏపీ ఈఏపీసెట్-2026 ఫలితాల విడుదల వాయిదా

అమరావతి,జూన్30 : ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్-2026 ఫలితాల విడుదలను రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసింది. సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాలు పూర్తిస్థాయిలో రానందున, విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మిగతా 2లో..

# ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్

- ఖనిజాలకు విలువ జోడింపుపై ప్రత్యేక దృష్టి
- మినరల్ వెల్త్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై అధ్యయనం
- టెక్నాలజీ వినియోగంతో ఉచిత ఇసుక తవ్వకాల పర్యవేక్షణ
- గనుల శాఖపై సమీక్ష లో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి,జూన్30 : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విలువైన ఖనిజ నిల్వల్ని గుర్తించేలా మినరల్ మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్రిటికల్ మినరల్స్, బల్క్ మినరల్స్‌తో పాటు విలువైన లోహాలు లభ్యం అయ్యే ప్రాంతాల మ్యాపింగ్ జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వెలికి తీసే ఖనిజాలకు విలువ జోడించేలా ప్రాసెసింగ్ ప్రక్రియను నిర్వహించే అంశంపైనా దృష్టి సారించాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఖనిజ సంపదకు సంబంధించి మార్కెట్ క్యాపిటలైజేషన్ కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎండీసీ ద్వారా విలువైన ఖనిజాల మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు అవకాశం ఉందన్నారు. దీనిపై నిపుణులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మిగతా 2లో..

## మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ భేటీ

మహారాష్ట్ర నుంచి రాష్ట్రానికి రెండు ఆడ పులులు ఇచ్చే అంశాలపై చర్చలు సాగాయి. ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించి భవిష్యత్తులో మరింత సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు తలెత్తాయన్నారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడ పులులు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని.. ఈ సహకారానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తూర్పు కనుమలలో పులుల సంరక్షణ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఏపీలోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడపులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు వచ్చాయని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆంధప్రదేశ్‌కు రెండు ఆడపులులను ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.

## వైభవంగా గోదావరి పుష్కరాల ఏర్పాట్లు

అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గోదావరి పుష్కరాల కోసం ఏడాది ముందుగానే పనులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. భక్తుల రద్దీ, మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మంత్రి అడ్లూరి చెప్పుకొచ్చారు. ధర్మపురి, కోటిలింగాల వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో పుష్కరాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.117 కోట్ల నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య వ్యవస్థలు, భక్తుల విశ్రాంతి కేంద్రాల నిర్మాణం వంటి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గత గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత మెరుగైన ఏర్పాట్లు చేయనున్నామని స్పష్టం చేశారు. రద్దీ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు, అత్యవసర వ్యవస్థలను బలోపేతం చేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు. పుష్కరాల నిర్వహణలో అనుభవం ఉన్న కన్‌స్టలెన్సీల సహకారంతో పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి గోదావరి పుష్కరాలను దేశవ్యాప్తంగా ఆదర్శవంతమైన ఆధ్యాత్మిక మహోత్సవంగా నిర్వహించడమే తమ లక్ష్యమని వివరించారు. పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించిన పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పుకొచ్చారు. భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ఢిల్లీ దర్బార్‌కు ఏటీఎంగా తెలంగాణ

నేతృత్వంలో భాజపా వెంట నడిచేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. భాజపాను గెలిపించిన రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. దేశంలో 12 ఏళ్లలో చాలా పరివర్తన వచ్చింది. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పశ్చిమబెంగాల్‌లో ఎలా గెలిచారని చాలా మంది నన్ను అడుగుతున్నారు. భాజపా కార్యకర్తల కష్టాలతో పశ్చిమబెంగాల్‌లో గెలిచామని చెప్పాను. అక్కడ పార్టీ కార్యకర్తలను చాలా ఇబ్బందులకు గురిచేశారు. అయినా, లెక్కచేయకుండా భాజపాని గెలిపించాలనే ఆలోచనతో వారు పనిచేశారు. సర్‌పై ప్రజలకు భాజపా కార్యకర్తలు అవగాహన కల్పించాలి. తెలంగాణలో సర్‌పై ప్రజలు సంతోషంగా ఉన్నారు. తెలంగాణలో ఆర్‌ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. ఇక్కడి నుంచి దిల్లీకి డబ్బులు వెళ్తున్నాయి. దిల్లీ దర్బార్‌కు తెలంగాణ ఏటీఎంగా మార్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇచ్చింది.. కానీ, ఒక్కటికూడా పూర్తి చేయలేదు. కాంగ్రెస్.. అవినీతి, నేరాల తరహా పాలన చేస్తున్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ కలిసే ఉన్నాయి. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని నితిన్ నబీన్ ఆరోపించారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

## భారత నూతన ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్

ధీరజ్ సేథ్ ప్రస్థానం ప్రారంభించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద నిరోధక దళానికి కమాండర్‌గా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఆయనకు ఉంది. సైన్యంలో కీలకమైన సదరన్ కమాండ్, సౌత్ వెస్టర్న్ కమాండ్.. రెండింటికీ ఆర్మీ కమాండర్‌గా ధీరజ్ సేథ్ వ్యవహరించారు. రక్షణ విభాగంలో ఎ÷–లానింగ్, కేపబిలిటీ డెవలప్‌మెంట్‌లో విశేష అనుభవం.. సైన్యం ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారించారు.

## కేంద్రమంత్రి బండికి ఊరట

బండి సంజయ్‌పై నమోదైన కేసును కొట్టివేసింది. హుజూరాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీ ఓటుకు రూ.25 వేల వరకు ఇస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. అలాగే ఓటర్లకు రూ.5 వేల చొప్పున ఇచ్చి, మిగిలిన మొత్తాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు పంచుకుంటున్నారని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో హుజూరాబాద్ పోలీసులు బండి సంజయ్‌పై ఐపీసీ సెక్షన్లు 188, 171సీ, 505(2)తో పాటు ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్ 123(3ఏ) కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో కేసును విచారించిన నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## ఆలయ భూ కేటాయింపుల్లో పారదర్శకత

యాదగిరిగుట్టలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు భూమి కేటాయింపు విషయమై స్పందిస్తూ, సదరు ల్యాండ్‌ను ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారమే కేటాయించాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే, ఆలయ పరిధిలో వివిధ మతాలకు స్థలాలు ఇచ్చే అంశంపై స్పష్టమైన, పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కుల సంఘాలకు స్థలాల కేటాయింపులపై కూడా నిర్దిష్ట నిబంధనలతో కూడిన ఒక పాలసీని సిద్ధం చేయాలని చెప్పారు. ఈ భూ కేటాయింపుల పక్రియలో దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమలలో అనుసరిస్తున్న నిబంధనలు, విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశర చేశారు. యాదగిరిగుట్టపై భక్తుల వసతి కోసం నిర్మించతలపెట్టిన అతిథిగృహాల నిర్మాణంలోనూ తిరుమల మోడల్‌నే అనుసరించాలని పేర్కొన్నారు. కొండపై కాటేజీలు, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణం చేపట్టేందుకు ఆసక్తి చూపే దాతలు, సంస్థల వివరాలతో కూడిన జాబితాను తక్షణమే రూపొందించాలని, వీరికి విడతలవారీగా నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూ సేకరణ పక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో ఒక ప్రత్యేక టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణ పనులు, నాణ్యతపై గతంలో నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి, దానిపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదికను తనకు అందజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు గడువు విధించారు

## దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందన్నారు. స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము అని కొనియాడారు. విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా13 మందికి రాష్ట్రపతి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, వీసీ పాల్గొన్నారు.

# తెలంగాణ రైతుల ఖాతాల్లో భరోసా నిధులు

రూ.7 లక్షల కోట్ల అప్పు చేసి ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కల్వకుంట్ల కుటుంబం చేసిన అప్పులు, తప్పుల భారం ఇప్పుడు తమ ప్రభుత్వం భరిస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. 'బకాయిలు పెట్టింది బకాసురుడు... కట్టే పాపం మాకా?' అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు వాయిదాల పద్ధతిలో జీతాలు చెల్లించే పరిస్థితి నెలకొందని, ధనిక రాష్ట్రామంటూ గొప్పలు చెప్పి, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తీసుకెళ్లారని విమర్శించారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు తెలంగాణ పరువు తీశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రజాపాలనలో ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రైతు భరోసా పథకం కింద రూ.36 వేల కోట్లు రైతులకు అందించినట్లు సీఎం వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ నిలిపివేస్తారనే దుష్ప్రచారం చేశారని, కానీ 2004లో రైతులకు ఉచిత విద్యుత్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. రైతుల కోసం ప్రతి నెల సుమారు రూ.6 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఉచిత విద్యుత్ కోసం రూ.30 వేల కోట్లు, రైతు బీమా కోసం రూ.4 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కోసం రూ.80 వేల కోట్లు వ్యయం చేసినట్లు సీఎం రేవంత్ వివరించారు.

### రైతుల సమస్యలు తెలిసిన వారం

తమ ప్రభుత్వానికి రైతుల కష్టాలు, వారి పంట కొనుగోలు సమస్యలు పూర్తిగా తెలుసని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకే రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేశామని, అన్నదాతలకు పూర్తి భరోసా కల్పించేందుకే ఈ నిధులను విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసా ఇచ్చి తీరుతామని, తాము అబద్దాలు చెప్పి పొద్దు గడుపుకునే రకం కాదని హితవు పలికారు. శిల్పకళావేదికలో అట్టహాసంగా నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ అబద్దాలు చెబుతూ పబ్బం గడుపుకునే నేతల మాటలు నమ్మవద్దన్నారు. కేటీఆర్, హరీష్ రావుల తీరుపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంపై పడి వీరిద్దరూ కట్టుకథలు అల్లుతూ తిరుగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీష్ రావు, ఇప్పుడు కాంగ్రెస్ పెట్టేది ఆశీర్వాద సభ కాదు క్షమాపణ సభ అనడం చూస్తుంటే.. అసలు ఆయన పదేళ్లు మంత్రిగా ఎలా పనిచేశాడో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రాన్ని దారుణంగా దోపిడీ చేసి, ఇప్పుడు ఏమీ తెలియనట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పులు చేసి రైతులకు ఏం చేసిందో తాము లెక్కలు తీశామని, వారు పదేళ్ల పాలనలో కేవలం 2 లక్షల 88 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి దాన్ని పెద్ద గొప్పగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిన్నర కాలంలోనే ఏకంగా 1 లక్ష 56 వేల కోట్లు ఖర్చు చేశామని, అయితే తాము చేసిన పనులను సరిగ్గా చెప్పుకోలేకపోతున్నామని భట్టి విక్రమార్క అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తాము ఇప్పుడు అసలు, వడ్డీలు కడుతున్నామని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పుల కోసం ప్రస్తుతం తమ ప్రభుత్వం 2 లక్షల 8 వేల కోట్ల రూపాయలను కేవలం అప్పులు కట్టడానికే ఉపయోగిస్తోందని వెల్లడించారు. ఒకవేళ కేసీఆర్ ఆనాడు అప్పులు చేయకుండా ఉండి ఉంటే, ఈ 2 లక్షల 8 వేల కోట్లను నేరుగా రైతుల కోసమే ఖర్చు చేసేవాళ్లం కదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు నోటికి వచ్చినట్లు తిడుతున్నా భరిస్తూ, వారు తెచ్చిన అప్పులు కడుతూనే రైతులకు తాము డబుల్ సాయం అందిస్తున్నామని భట్టి పేర్కొన్నారు. రైతులు పండించిన పంట వారి కుటుంబాలకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్తూ.. నిత్యం తప్పుడు ప్రచారాలు చేసే ఇలాంటి నాయకుల పట్ల రైతాంగం జాగ్రత్తగా ఉండాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

# కావాలనే తెలంగాణపై బిజెపి కక్ష

అప్పగించాలని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడితే భారతీయ జనతా పార్టీ నాయకుల ఇళ్ల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎరువుల కొరత విషయంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అభివృద్ధి గిట్టని బిజెపి, బిఆర్ఎస్ నేతలు అదేపనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం చేసే మంచి పనులను జీర్ణించుకోలేక భవిష్యత్తులో అధికారం దక్కదనే ఆవేశం, ఆక్రోశంతో కేటీఆర్,హరీష్ రావులు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఎవరిపైనా కక్షపూరిత చర్యలు తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. తప్పుచేసిన వాళ్లను జైలులో వేస్తేనే శిక్షించినట్లు కాదు. ప్రతి ఎన్నికల్లో వాళ్లను ఓడించి ప్రజలు శిక్షిస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని బీజేపీ పగటి కలలు కంటోందని మంత్రి ఎద్దేవా చేశారు. ఆశ ఉండడంలో తప్పులేదని, కానీ ఆ పార్టీ అత్యాశకు పోతోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్.. ఒకే తాను ముక్కలని విమర్శించారు. కాళేశ్వరం అవినీతి, థర్మల్ పవర్ ప్లాంట్ల అక్రమాలపై సీబీఐ విచారణ కోరితే.. కేంద్రం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

### వరంగల్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

సిద్దిపేట,జూన్30 : వరంగల్ అభివృద్ధి గురించి మాట్లాడే ముందు బీజేపీ నాయకులు ప్రజలకు నిజాలు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ చేశారు. కొత్తగా జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన నాయకుడు కేవలం తనను తాను నిరూపించుకోవాలనే ఉద్దేశంతో వాస్తవాలు తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వరంగల్ ఎయిర్‌పోర్టును మంజూరు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానిదే. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇప్పటికే ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఎయిర్‌పోర్టు పక్రియ వేగం పుంజుకుంది. పదేళ్లు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పూర్తి చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా పట్టణాల అభివృద్ధికి మా ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తోంది. హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లో సుమారు రూ.5 వేల కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించాం. హైదరాబాద్ తర్వాత వరంగల్‌ను అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం. స్మార్ట్ సిటీ నిధులపై ఆరోపణలు చేసే బీజేపీ, పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలి. నిధులు వెనక్కి వెళ్లే పరిస్థితి ఎందుకు వచ్చిందో కూడా సమాధానం ఇవ్వాలన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్న తీరు ఆశ్చర్యంగా ఉంది. కార్పొరేషన్‌లో మెజారిటీ లేకుండా మేయర్ అవుతామని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని అన్నారు. ఎరువుల సరఫరా విషయంలో కూడా బీజేపీ వాస్తవాలను వక్రీకరిస్తోంది. ఎరువులు తయారు చేసి రాష్ట్రాలకు పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వమే. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వాటిని అందించే బాధ్యతను నిర్వర్తిస్తోంది. తెలంగాణకు రావాల్సిన నిధులు, ఎరువుల విషయంలో కేంద్రం అన్యాయం చేస్తోందన్నారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్లే ప్రతి రూ.10లో తిరిగి కేవలం రూ.3 మాత్రమే వస్తున్నాయి. మిగిలిన నిధుల గురించి కేంద్రం సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రి గారు, మంత్రులు పలుమార్లు ఢిల్లీ వెళ్లినా రాష్ట్రానికి రావాల్సిన నిధులపై స్పందన లేదన్నారు. వరంగల్ అభివృద్ధిపై కేంద్ర మంత్రి బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎవరైనా బహిరంగ చర్చకు రావచ్చు. తెలంగాణకు బీజేపీ చేసిన మేలు ఏమిటో, వరంగల్ అభివృద్ధికి వారు చేసిన కృషి ఏమిటో ప్రజల ముందే చర్చిద్దాం అని మంత్రి అన్నారు.

# ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్

బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యుమినా లాంటి వివిధ ఖనిజాలకు విలువ జోడింపు పక్రియ ద్వారా గరిష్టంగా రెవెన్యూను ఆర్జించేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఖనిజ ఆదాయం కారణంగానే రెవెన్యూ మిగులు సాధించాయని సీఎం వ్యాఖ్యానించారు. ఖనిజాల వ్యాల్యూ అడిషన్ కు సంబంధించి విస్తృతంగా చర్చించి ఓ ప్రత్యేక విధానం తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. రాష్ట్రంలోనే ఈ ఖనిజాల విలువ జోడింపు పక్రియ జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ, ఒడిశా, కేరళ లాంటి రాష్ట్రాల్లో లభ్యమయ్యే అత్యంత విలువైన రేర్ ఎర్త్ మినరల్స్‌పై క్లస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ లాంటి హై వాల్యూ మినరల్స్ నిల్వలు ఏమేరకు ఉన్నాయన్న దానిని గుర్తించాలన్నారు. ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్ సహా విలువైన లోహాలను తయారు చేసేందుకు రేర్ ఎర్త్ మినరల్స్ వెలికితీత జరగాలన్నారు. ప్రత్యేకమైన పరికరాల తయారీకి కీలకమైన ఈ లోహాలు అణు ఇంధనం సహా వ్యూహాత్మకంగా దేశానికి కూడా అత్యంత కీలకమని సీఎం అన్నారు. రాష్ట్రంలో జొన్నగిరి సహా చిత్తూరు జిల్లా చిగురుగుంట వద్ద కూడా బంగారం నిల్వలు ఉన్నాయని మిగతా బ్లాక్స్ పై కూడా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి గనుల శాఖకు సూచనలిచ్చారు. రాష్ట్రంలోని 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్ ఖనిజాలు సహా ఇతర విలువైన ఖనిజాలను గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మైనింగ్ ఆపరేషన్స్ ద్వారా రెవెన్యూలో 18 శాతం మేర వృద్ధి నమోదైనట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఖనిజ సంపద ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. ఇసుక తవ్వకాల, సరఫరా పై కూడా పూర్తి స్థాయి నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలతో పాటు శాటిలైట్ చిత్రాల ద్వారా విశ్లేషించటంతో పాటు వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల కోసమే ఇసుకపై వెయ్యి కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని వదిలేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సీఎస్ సాయి ప్రసాద్, గనుల శాఖ, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, పీయుష్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అడుగడుగునా రైతులకు కాంగ్రెస్ మోసం

ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ సమయాల్లో రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియో క్లిప్పింగులను సభలో ప్రదర్శించిన హరీష్ రావు.. సీఎం అనుచిత వ్యాఖ్యల వల్ల ముఖ్యమంత్రి కుర్చీ విలువ కూడా పూర్తిగా తగ్గిపోయిందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ ఎలాంటి హామీలు ఇవ్వకపోయినా, ప్రజలకు ఏం కావాలో ముందే గుర్తించి పనులు చేసేవారని హరీష్ రావు గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతాంగానికి ఇచ్చిన బోనస్ హామీ అంతా ఒక బోగస్ వ్యవహారంగా మారిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయని, మార్కెట్లలో తరుగు పేరుతో నిరుపేద రైతులను దారుణంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. చివరకు రైతులకు సకాలంలో యూరియా ఇవ్వడంలో కూడా ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. షాపుల్లో అసలు యూరియా స్టాక్ ఉంచడం లేదు కాబట్టే.. ఆ నిజాన్ని కప్పిపుచ్చుకోవడానికి యాప్ లంటూ కొత్త కథలు మొదలుపెట్టారని దుయ్యబట్టారు. ఇదే క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రి జూపల్లి కృష్ణారావు తీరుపై కూడా హరీష్ రావు చమత్కరించారు. జిల్లా మంత్రిగా ఉన్న జూపల్లి అసలు ఏం మాట్లాడుతాడో, ఎందుకు మాట్లాడుతాడో ఆయనకే అర్థం కాదంటూ ఎద్దేవా చేశారు.

రైతుల సమస్యలను పట్టించుకోవడంలో జిల్లా మంత్రులు, ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారని, కాంగ్రెస్ మార్క్ మోసపూరిత పాలనపై రైతాంగం తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని హరీష్ రావు హెచ్చరించారు.జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్‌లో రైతుల ఆశీర్వాద సభ మీటింగ్ పెట్టిండు. నా దృష్టిలో రైతులను అడుగడుగున వంచించినవ్ కదా.. అది రైతు ఆశీర్వాద సభ కాదు.. రైతు వంచన సభ అని పెట్టుకో అని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. ఎన్నికల ముందు ఎకరానికి రూ.15 వేలు రైతు బంధు ఇస్తామని హామీనిచ్చిర్రు.. కానీ ఇచ్చిందెంత రూ.12 వేలు.. అవి కూడా ఒక పంట మొత్తానికే 9వేలు ఎగ్గొట్టిండు. ఒక పంట 3 ఎకరాలే ఇచ్చాడు. ఇంకో పంట 2 ఎకరాల వరకే ఇచ్చాడు.. వాళ్లిచ్చిన ప్రకారం లెక్క తీస్తే ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధుపై రూ.29300 కోట్లు రైతు బంధు పేరిట రైతులకు బాకీ పడిందన్నారు హరీశ్ రావు .జడ్చర్ల సభ నుంచి అడుగుతున్నా రేవంత్ రెడ్డి నువ్వు పెట్టుకున్న ఈ రైతు వంచన సభలో రూ.29300 కోట్లు ఎప్పటిలోపు ఇస్తావో తెలంగాణ రైతాంగానికి చెప్పాలని డిమాండ్ చేస్తున్నానన్నారు హరీశ్ రావు. ఈ బాకీ బడ్డ రైతు బంధు డబ్బులు ఎన్ని రోజుల్లోగా తిరిగిస్తావో చెప్పలని తెలంగాణ రైతుల పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన నేను రేవంత్ రెడ్డిని అడుగుతున్నానన్నారు.

# 30 నెలల్లో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధుల ఎగవేత

పాలనలో దాదాపు రూ.30 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట నాటకాలు ఆడటానికి ఏమాత్రం సిగ్గనిపిస్తలేదా? గత రెండున్నరేళ్లలో ఎగ్గొట్టిందే ఎక్కువ అని 70 లక్షల మంది రైతులు శాపనార్థాలు పెడుతుంటే.. ఆశీర్వాద సభల పేరిట డ్రామాలా? కేవలం ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగ సభ పెట్టే.. నీ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించు కుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా నాలుగుసార్లు రైతుభరోసా ఎగ్గొట్టిన మీ ద్రోహాన్ని రైతులు మరిచిపోతారని అనుకోవడం మీ అవివేకమే. ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తానని గ్యారెంటీల గారడీ చేసి, చివరికి ఉన్నది ఊడగొట్టే దుస్థితి తెచ్చినందుకు ముందు ముక్కునేలకు రాయాలి. అరకొరగా ఒకటి, రెండు ఎకరాలకు వేసినట్టు చేసి చేతులు దులుపుకుంటున్న మీ పాపం మిమ్మల్ని నిరంతరం శాపంలా వెంటాడటం ఖాయం. ఇప్పటికే రూ.50 వేల కోట్లతో చేయాల్సిన రెండులక్షల రుణమాఫీని, చారాణా కూడా చేయకుండా అధికారంలోకి రాగానే అన్నదాత గొంతుకోశావు. 72 సార్లు నీ ఢిల్లీ టూర్లకు, పనికిరాని ఈ పబ్లిక్ మీటింగ్‌లకు పెడుతున్న కోట్ల రూపాయల ఖర్చును ఆదాచేసి ఉంటే రైతులకు పెట్టుబడి సాయం దక్కేది. రాష్ట్రవ్యాప్తంగా యూరియా దొరకక అల్లాడుతున్న అన్నదాతల కష్టాల నుంచి అటెన్షన్ డైవర్షన్ చేసే ఈ దిక్కుమాలిన చర్యలు ఏమాత్రం పనిచేయవని గుర్తుపెట్టుకో. కేంద్రం ఎంత కొంటే అంతే కొంటామని పంట కొనుగోళ్ల బాధ్యత నుంచి పూర్తిగా తప్పుకున్న మీ చేతకానితనాన్ని చూసి అన్నదాతలు పట్టలేని కోపంతో రగిలిపోతున్నారు. కేసీఆర్ టంచన్‌గా 11 సార్లు, రూ.73 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాలో వేసి రాష్ట్రంలో వ్యవసాయ విప్లవానికి నాంది పలికారు. పదేళ్లు పండగలా సాగిన వ్యవసాయాన్ని దండగలా మార్చి, రైతుకు వెన్నుపోటు పొడుస్తున్న మీ దుర్మార్గాన్ని అన్నదాతలు ఎన్నటికీ క్షమించే ప్రసక్తే లేదు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో రైతు బాంధవుడిగా కేసీఆర్ నిలిచి ఉంటే.. మీరు ఎప్పటికీ రైతు ద్రోహిగానే మిగిలి ఉంటారని గుర్తుపెట్టుకోండి' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.



# సంపాదకీయం

## మనం పౌరులమన్న దానికి గుర్తింపు ఏదీ ?

ఇప్పుడు పౌరసత్వానికి గుర్తింపు ఏంటన్న చర్చ జోరుగా సాగుతోంది. పాస్‌పోర్టు కాదన్నారు. ఆధార్ కూడా కాదన్నారు. ఓటరు ఐడి అంతకన్న కాదన్నారు. మరి ఏది మనలను భారతీయులు అని గుర్తించడానికి అన్నది..? దీనికి సమాధానం కనిపించడం లేదు. కాదన్నవారు చెప్పడం లేదు. సర్ ప్రక్రియ సాగుతున్న వేళ దీనిపై పెద్ద దుమారమే లేచింది. పాస్‌పోర్ట్ కూడా కాదన్నప్పుడు ఏది అన్న ప్రశ్న సహజంగానే వస్తోంది. అసలు మన దేశంలో పౌరసత్వాన్ని ఎలా గుర్తిస్తారు? రాజ్యాంగం ఏం చెబుతోంది? పాస్‌పోర్ట్ పౌరసత్వ ధృవీకరణ పత్రం కాకపోతే.. అసలైన గుర్తింపు ఏది? ఎవరు భారతీయులో తేల్చేది ఎవరు వంటి సందేహాలు ఇప్పుడు సామాన్యుల మదిని తొలుస్తున్నాయి. విదేశీ వ్యవహారాల శాఖ ఏం చెప్పింది..మన దేశంలో చాలా మందికి పాస్‌పోర్ట్ ఉంటే అదే అసలైన పౌరసత్వ గుర్తింపు అని ఓ బలమైన నమ్మకం ఉంది. ఎవరైనా విదేశాలకు వెళ్లాలన్నా గుర్తింపు కార్డుగా చూపించాలన్నా అందరికీ ముందుగా గుర్తొచ్చేది పాస్‌పోర్టే. అయితే విదేశీ వ్యవహారాల శాఖ నుంచి వచ్చిన ఓ ప్రకటన ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పాస్‌పోర్ట్ కేవలం ప్రయాణ పత్రం మాత్రమేనని.. అది పౌరసత్వానికి నిదర్శనం కాదని ఇటీవల తేల్చి చెప్పింది. ఆధార్ కూడా కేవలం గుర్తింపు కార్డు మాత్రమేనని గతంలోనే తేల్చారు. ఇన్ని ప్రశ్నల మధ్య అసలు ఏంటన్నది కేంద్రమే తేల్చాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వంపైనే ఈ బాధ్యత ఉంది. పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా విదేశీ వ్యవహారాల శాఖ చేసిన ప్రకటన ఇప్పుడు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. భారతీయులకు పాస్‌పోర్ట్ కేవలం ఒక ట్రావెల్ డాక్యుమెంట్ మాత్రమేనని స్పష్టం చేసింది. ప్రభుత్వ అధికారుల పటిష్టమైన విచారణ తర్వాతే పౌరులకు దీన్ని జారీ చేస్తారు. భారత రిపబ్లిక్ పేరుతో జారీ అయ్యే ఈ పత్రం ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందుతుంది. అయితే ఇది ఒక వ్యక్తిని భారతీయ పౌరుడిగా గుర్తించేందుకు చట్టబద్ధమైన నిదర్శనం ఎంతమాత్రం కాదు. మిగతా దేశాలతో పోలిస్తే భారత పౌరసత్వ నిర్ధారణలో ఒక పెద్ద సమస్య దాగి ఉంది. అమెరికా, బ్రిటన్ లాంటి దేశాల్లో పౌరులందరికీ ఒకే తరహా యూనివర్సల్ సిటిజన్ షిప్ సర్టిఫికెట్ ఉంటుంది. కానీ మన దేశంలో పౌరులందరికీ ఇచ్చే ఒకే ఒక్క పౌరసత్వ ధృవీకరణ పత్రం అంటూ ఏదీ లేదు. ఎక్కువ మంది భారతీయుల పౌరసత్వం పుట్టుక ఆధారంగానే వస్తుంది. చాలామంది పాతతరం భారతీయులకు ఓటరు జాబితాలు, స్కూల్ సర్టిఫికెట్లు, భూమి రికార్డులే ప్రధాన ఆధారాలు. వీటన్నింటినీ క్రమబద్ధీకరించేందుకే ఎన్నార్సీ అమలును గతంలో ప్రతిపాదించారు. అసోంలో అమలు చేసిన ఎన్నార్సీలో సరైన డాక్యుమెంట్లు లేక దాదాపు 19 లక్షల మంది జాబితాలో చోటు కోల్పోయారు. అందుకే రాజ్యాంగం కల్పించిన పౌరసత్వ నిబంధనల పట్ల సరైన అవగాహన ఉండటం అత్యంత అవసరం. న్యాయపరమైన సవాళ్లు ఎదురైనప్పుడు.. కోర్టుల్లో పాస్‌పోర్ట్ చూపించి పౌరసత్వాన్ని నిరూపించుకోలేరు. భారత పౌరులు ఎవరనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 5 నుంచి 11 వరకు 1955 పౌరసత్వ చట్టం స్పష్టంగా నిర్వచించాయి. ఈ చట్టాల ప్రకారం ఏ ఒక్క పత్రం కూడా పౌరసత్వానికి పూర్తి స్థాయి ఆధారంగా పరిగణించదు. పౌరసత్వం అనేది పుట్టుక.. తల్లిదండ్రుల మూలాలు.. నివాసం ఆధారంగా వచ్చే ఒక చట్టపరమైన హోదా. మన దగ్గర ఉన్న రికార్డులు కేవలం ఆ వాస్తవాలను నిర్ధారించే సాక్ష్యాలుగా మాత్రమే పనిచేస్తాయి. ఉదాహరణకు ఆధార్, ఓటర్ ఐడీ, పాన్ కార్డ్ లాంటివి గుర్తింపు కార్డులు మాత్రమే కానీ అవే పౌరసత్వానికి తుది ఆధారాలు కావు. 1955 పౌరసత్వ చట్టం ప్రకారం పౌరసత్వాన్ని నాలుగు మార్గాల్లో పొందవచ్చు. మొదటిది పుట్టుకతో వచ్చే పౌరసత్వం. 1950 నుంచి 1987 మధ్య భారత్‌లో జన్మించిన వారందరూ సహజంగానే పౌరులు అవుతారు. ఆ తర్వాత 2003 వరకు జన్మించిన వారిలో తల్లిదండ్రుల్లో కనీసం ఒక్కరైనా భారతీయులై ఉండాలి. ఇక రెండో మార్గం వారసత్వం. విదేశాల్లో పుట్టిన పిల్లల తల్లిదండ్రుల్లో ఒకరు భారతీయులై ఉండి.. ఏడాదిలోపు కాన్సులేట్‌లో నమోదు చేసుకుంటే పౌరసత్వం లభిస్తుంది. మూడోది రిజిస్ట్రేషన్ ద్వారా.. నాలుగోది నిర్దిష్ట కాలం దేశంలో ఉండటం ద్వారా పొందే పౌరసత్వం. ఇది కనీసం 12 ఏళ్ల పాటు భారత్‌లో నివసించిన విదేశీయులకు ఇస్తారు. పాకిస్థాన్ సింగర్ అద్నాన్ సమీకి ఇలాగే భారత పౌరసత్వం లభించింది. పౌరులు కాని వారికి పాస్‌పోర్టు ఇవ్వకూడదనే నియమం కూడా ఏమీ లేదు. పాస్‌పోర్ట్ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పరిస్థితుల్లో విదేశీయులకు కూడా ట్రావెల్ డాక్యుమెంట్లు జారీ చేయవచ్చు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ అధికారాన్ని కేంద్రం ఉపయోగిస్తుంది. రాజకీయ కారణాలతో ఏ దేశం లేని వాళ్లుగా మిగిలిపోయిన వారికి ఇలాంటి వెసులుబాటు ఇస్తారు. భారత్‌లో ఉంటున్న టిబెటన్ శరణార్థులకు, శ్రీలంక తమిళులకు వేరే దేశాలకు వెళ్లేందుకు ప్రత్యేక ప్రయాణ పత్రాలు జారీ చేస్తారు. ఇవన్నీ చూస్తే.. పాస్‌పోర్ట్ ఉంటే వారు పక్కా భారతీయులు అనుకోవడం పొరపాటే అవుతుంది. పౌరసత్వ వివాదాలపై దేశంలోని అత్యున్నత న్యాయస్థానాలు ఎన్నోసార్లు స్పష్టమైన తీర్పులు ఇచ్చాయి. సుప్రీంకోర్టు సహా పలు హైకోర్టులు పాస్‌పోర్టును ఒక గుర్తింపుగా మాత్రమే చూశాయి. ఓటరు నమోదు కోసం ఎన్నికల సంఘం పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రాలను బలమైన సాక్ష్యాలుగా అంగీకరిస్తుంది. కానీ కోర్టులు మాత్రం పౌరసత్వ వివాదాల్లో వీటిని తుది ఆధారాలుగా అంగీకరించవు. పౌరసత్వాన్ని నిరూపించుకునే బాధ్యత పూర్తిగా సదరు వ్యక్తి పైనే ఉంటుందని కోర్టులు తేల్చి చెప్పాయి. దీంతో ఇప్పుడు పౌరసత్వ కార్డులు తీసుకోవాల్సిన అవసరం కూడ ఆ రావచ్చు. దీనికి కూడా కేంద్రం కసరత్తు చేస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌ను పరిగణలోకి తీసుకోకుంటే సమగ్రమైన భారతీయతకు సంబంధించిన కార్డు లేదా పత్రం అవసరం ఏర్పడింది.

# గర్భిణులు,డయాలసిస్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### –జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 30 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు, మెరుగైన సౌకర్యాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి (ఎంసీహెచ్),



జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంసీహెచ్‌లోని ఏఎన్‌సీ విభాగం, టిఫ్ఫా స్కానింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్.. గర్భిణుల ఆరోగ్య నివేదికలను, స్కానింగ్ రికార్డులను తనిఖీ చేశారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులను గుర్తించి ప్రత్యేక చికిత్స, పోషకాహారం అందించాలని, టిఫ్ఫా స్కానింగ్‌ను పూర్తిస్థాయిలో వినియోగించి రోజూ కనీసం ఐదుగురికి స్కానింగ్ చేయాలని ఆదేశించారు. పేద గర్భిణులు ప్రైవేటుకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే సేవలు పొందేలా చూడాలన్నారు. జీజీహెచ్‌లోని డయాలసిస్ వార్డును తనిఖీ చేసి రోగులతో మాట్లాడారు. వార్డును గ్రౌండ్ ఫ్లోర్‌కు మార్చాలని రోగులు కోరగా, క్రిటికల్ కేర్ యూనిట్‌లో మరో డయాలసిస్ వార్డు ఏర్పాటు చేస్తామని, అదనపు వీల్‌చైర్లు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. అవసరమైన మౌలిక సదుపాయాలకు ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తామన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి డా. సాయినాథ్ రెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ శివప్రసాద్, ఇతర వైద్యులు ఉన్నారు.

# వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 30 (విజన్ ఆంధ్ర) వనపర్తి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దేవస్థానాన్ని సందర్శించిన కలెక్టర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కాంప్లెక్స్, సీసీ రోడ్లు తదితర పనుల పురోగతిని పంచాయతీరాజ్ డీఈ లక్ష్మీనారాయణను అడిగి తెలుసుకున్నారు. దేవస్థాన చైర్మన్ రఘునాథాచార్యులు అదనపు భవనాల నిర్మాణం చేపట్టాలని కోరగా, ప్రతిపాదిత నిర్మాణాలకు అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ అయ్యాలూరి రఘునాథాచార్యులు, ప్రధాన



అర్చకులు సత్యం, పంచాయతీరాజ్ డీఈ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో ఎన్ సీ డబ్ల్యూ ఎ ఉద్యోగుల క్వార్టర్స్ కేటాయింపునకు కౌన్సిలింగ్ నిర్వహణ



కొత్తగూడెం బ్యూరో, జూలై 01(విజన్ ఆంధ్ర)సింగరేణి కొత్తగూడెం ఏరియాకు చెందిన ఎన్ సీ డబ్ల్యూ ఎ ఉద్యోగుల క్వార్టర్స్ కేటాయింపుకు సంబంధించి కౌన్సిలింగ్ కార్యక్రమం మంగళవారం రుద్రంపూర్‌లోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో సీనియారిటీ ప్రాతిపదికన నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో ఎన్ సి , ఎమ్ సి , ఎమ్ హెచ్ , అలాగే సి 2, టి 2, ఎమ్ డి కేటగిరీల క్వార్టర్స్ కేటాయింపు ప్రక్రియను యాజమాన్యం, కమిటీ సభ్యులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించారు. క్వార్టర్స్ కేటాయింపుకు సంబంధించిన విధానాలు, అర్హత ప్రమాణాలు, ప్రాధాన్యత క్రమం తదితర అంశాలను అధికారులచే ఉద్యోగులకు వివరించారు.మొత్తం 82 మంది కొత్తగూడెం ఏరియాకు చెందిన ఉద్యోగులు కౌన్సిలింగ్‌కు నమోదు చేసుకోగా, వారిలో 23 మంది క్వార్టర్స్‌ను ఎంపిక చేసుకున్నారు. 40 మంది ఉద్యోగులు గైర్హాజరు కాగా, 19 మంది ఆసక్తి చూపలేదని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం ఎం. గోవిందరావు, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, డీజీఎం (ఈ&ఎం) క్రిస్టోఫర్, ఇన్‌చార్జ్ హెచ్‌వోడీ (సివిల్) కె. రాజారాం, డీవైపీఎం జి. హరీష్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్‌తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వనపర్తి, పెబ్బేరులో ఎస్ఐఆర్ ప్రక్రియ తనిఖీ

### -అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 30 (విజన్ ఆంధ్ర) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం వనపర్తి మున్సిపాలిటీలోని పలు వార్డులు, పెబ్బేరు మండలం కంచిరావుపల్లిలో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన, బీఎల్‌ఓల ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని ఆకస్మికంగా పరిశీలించారు. పలు ఇళ్లను సందర్శించి ఓటర్లతో మాట్లాడి ఫారాలు అందాయా లేదా అని ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఓటరికీ ఫారం అందేలా చూడాలని, ఒక్క ఓటరు కూడా మిస్ కాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈసీఐ మార్గదర్శకాల ప్రకారం గడువులోగా వంద శాతం ప్రక్రియ పూర్తి చేయాలని, ఫారాలు నింపే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. తనిఖీలో వనపర్తి, పెబ్బేరు తహసీల్దార్లు, సూపర్‌వైజర్లు, వార్డు అధికారులు, బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం

### – గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి. జూన్ 30: (విజన్ ఆంధ్ర)ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాంప్రజా సమస్యలపై గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్రభూగర్భ డ్రైనేజి,సీసీ రోడ్ల,మంచి నీటి పైప్ లైన్ల పనులు త్వరలోనే చేపడతామని హామీశేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖజాగుడ గ్రామం లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఖజాగుడ గ్రామం లోనీ ప్రజలు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమస్యలను మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఈ రోజు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలతో కలిసి సమస్యలపై ఈరోజు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ పాదయాత్ర ప్రధానంగా పురాతన భూగర్భ డ్రైనేజి పైపులైన్‌లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పైపులు దెబ్బతినడం వల్ల డ్రైనేజి నీరు తరచుగా నిలిచిపోతూ, డ్రైనేజి నీరు ఓవర్‌ఫ్లో ఇళ్లలోకి చేరి రోజువారీ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు ప్రజలు ఆవేదన



వ్యక్తం చేశారు.పురాతన భూగర్భ డ్రైనేజి పైపులైన్‌లను ఆధునిక పైపులైన్‌లతో మార్చి భూగర్భడ్రైనేజి పైపులైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.వీటితో పాటు పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయాలని గంగాధర్ రెడ్డి ని కోరారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తక్షణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు వాటిని నోట్ చేసుకొని వీలైనంత త్వరగా అందుకు అవసరమైన నిధులు కేటాయించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు ఆదేశించారు.పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తలెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. వర్షాకాలంలో నీటి నిల్వలు, భూగర్భ డ్రైనేజీ ఓవర్‌ఫ్లో వంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం సంబంధిత అధికారులు సమగ్ర సాంకేతిక నివేదికను సిద్ధం చేయాలని మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని నమోదు చేసి,వాటి పరిష్కారానికి కాలపరిమితి నిర్ణయించి సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ప్రజాధనం వృథా కాకుండా పూర్తి పారదర్శకతతో పనులు నిర్వహించాలని సూచించారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి పైప్‌లైన్లు, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లు, వర్షపు నీటి కాలువలు వంటి అన్ని మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తయ్యే వరకు సంబంధిత శాఖల అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబానికి మెరుగైన మౌలిక వసతులు అందే వరకు నిరంతరం ప్రజల మధ్యే ఉండి వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తానని గంగాధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, హెచ్ఎండబ్ల్యుఎస్ మేనేజర్ భాస్కర్,అరుణ్ గౌడ్, సుధాకర్, కిషోర్ ,రాజేష్, నిర్మల, భారతి, సుమన్, శ్రీశైలం,అరుణ్ కుమార్, నవీన్ యాదవ్, రాజేష్, నరేష్, అరవింద్ గౌడ్, సింగ్,రాజు,స్థానిక నేతలు, బస్తీ వాసులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి జోన్‌లో డ్రైనేజీ వ్యవస్థపై జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ సమగ్ర సమీక్ష

శేరిలింగంపల్లి. జూన్ 30: (విజన్ ఆంధ్ర)శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఈరోజు సీ.యమ్.సీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు కన్సల్టెంట్ ఎన్ పి సి ఇ. ప్రతినిధులతో కలిసి జోన్ పరిధిలోని డ్రైనేజీ ప్యాటర్న్, ఫ్లో హైడ్రాలిక్స్‌పై విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. – డ్రైనేజీ నెట్‌వర్క్ మ్యాపింగ్: జోన్‌లోని ప్రధాన, అనుబంధ నాలాల ప్రస్తుత




పరిస్థితి, నీటి ప్రవాహ సామర్థ్యంపై ఎన్ పి సి ఇ సమర్పించిన సాంకేతిక నివేదికను పరిశీలించారు. – వరద ముంపు ప్రాంతాలు: రుతుపవనాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు.

– హైడ్రాలిక్ డిజైన్: ప్రస్తుత డ్రైన్ల కెపాసిటీ, వాటర్ ఫ్లో వేగం, అవరోధాల తొలగింపుపై ఇంజనీరింగ్ విభాగానికి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ పలు సూచనలు చేశారు.

– దీర్ఘకాలిక ప్రణాళిక: భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా స్టార్మ్ వాటర్ డ్రైన్ల అభివృద్ధి, మిస్సింగ్ లింక్‌ల పూర్తి కోసం డి.పి.ఆర్. తయారీ వేగవంతం చేయాలని ఎన్ పి సి ఇ ని ఆదేశించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, “శేరిలింగంపల్లి జోన్‌లో వేగంగా జరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం ప్రాధాన్యత. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ఎన్ పి సి ఇ నివేదిక ఆధారంగా తక్షణ, దీర్ఘకాలిక పనులను గుర్తించి టైమ్‌బౌండ్‌గా పూర్తి చేయాలి” అని అన్నారు. సమీక్షలో జోనల్ కమిషనర్తో, పాటుగా సి ఈ శ్రీలక్ష్మి ఎస్ ఈ శంకర్, ఈఈ లు, ఏసీపీ డిప్యూటీ ఈఈలు, ఎన్ పి సి ఇ టెక్నికల్ టీమ్ పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో కిరీట సమర్పణ మహోత్సవం

శేరిలింగంపల్లి.జూన్ 30: (విజన్ ఆంధ్ర)శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్నపల్లి తండా గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కిరీట సమర్పణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. శంకరి లక్ష్మి, శంకరి అనంతయ్య దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పవిత్ర కిరీటాన్ని సమర్పించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ



అర్చకులు వేదమంత్రోచ్ఛారణల నడుమ కిరీట సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయానికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ శంకరి లక్ష్మి అనంతయ్య దంపతులను దేవస్థాన కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వామివారి ప్రసాదం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి గోపన్నపల్లి తండాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు, భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోవస్థాన కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు, శంకరి లక్ష్మి అనంతయ్య కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్ జూన్ 30 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ చంద్రిక ఒక ప్రకటనలో తెలిపారు కామర్స్ (2 ) కంప్యూటర్ సైన్స్ ( 1) ఫిజికల్ డైరెక్టర్స్ ( 1) పోస్టుల కోసం మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నారు సంబంధిత పిజీలో 55% మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు నెట్ ,సెట్, పీహెచ్డీ మరియు బోధన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత కలదు అసక్తి కలిగిన మహిళ అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ను తీసుకొని 1 /07 /2026 నుండి 5 / 07 / 2026 దాస్ నగర్ నిజాంబాద్ డిగ్రీ కళాశాలలో సమర్పించాలని డెమో తేదీ 07/07/ 2026 ఇంటర్వ్యూ డెమో .ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు

# అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## కుట్టు మిషన్ల పంపిణీ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..




నిజామాబాద్ జూన్30:(విజన్ ఆంధ్ర )మహిళలు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి పొందాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. మైనార్టీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని న్యాక్ భవనంలో కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. మైనార్టీ శాఖ ప్రత్యేకంగా శిక్షణ అందించి కుట్టు మిషన్లు అందించడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుట్టు మిషన్ లకు సంబంధించి పీఎం విశ్వకర్మ పథకం అందుబాటులోకి తీసుకువచ్చిందని గుర్తుచేశారు. ప్రస్తుతం మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో 500 కుట్టు మిషన్ల ను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నూడా చైర్మన్ కేశ వేణు, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మఠం పవన్, అనిత సురేష్, ప్రీతి ప్రవీణ్, పవన్ ముందడ, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా..



సూర్యాపేట జూన్ 30:(విజన్ ఆంధ్ర)రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాలకు అందించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పేదింటి మహిళలు సద్వినియోగపరుచుకోవాలని సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూర్ (ఎస్), చివ్వెంల, పెన్ పహాడ్, సూర్యాపేట అర్బన్ రూరల్ మండలాలకు చెందిన 150 మంది లబ్ధిదారులకు రూ. 1,50,17,400 కోట్ల విలువైన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జగదీష్ రెడ్డి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని వీటిని ప్రతి ఒక్క పేదింటి మహిళ సద్వినియోగపరుచుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## పారిశుధ్యం, వన మహోత్సవంపై సమన్వయం అవసరం కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



ములుగు, జూన్ 30;విజన్ ఆంధ్ర ప్రతినిధిమేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణ, వన మహోత్సవ కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం మేడారం హరిత హోటల్లో జాతర అభివృద్ధి పనులు, పారిశుధ్యం, వన మహోత్సవ కార్యక్రమాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మేడారం పరిసర ప్రాంతాల్లో వన మహోత్సవ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, కార్యనిర్వాహక అధికారులు పరస్పర సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.
అటవీ శాఖ నర్సరీల నుంచి మొక్కలను అందుబాటులోకి తీసుకువచ్చి నాటాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

# ఓటర్ల జాబితా సవరణను విజయవంతం చేయాలి

## బీఆర్ఎస్ కార్యకర్తలకు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపు



ములుగు, జూన్ 30 ;విజన్ ఆంధ్ర ప్రతినిధి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ముమ్మర సవరణ (ూ×=) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియను ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో దగ్గరుండి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో బూత్ స్థాయి నాయకులతో కలిసి ఓటర్ల జాబితా పరిశీలన, ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ప్రతి అర్హుడికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యకర్తలకు సూచనలు: గ్రామాలు, వార్డుల్లో 18 ఏళ్లు నిండిన యువతీయువకులను గుర్తించి కొత్త ఓటరుగా నమోదు చేయించాలని, ఓటరు కార్డుల్లో తప్పులు, మార్పులు ఉంటే బీఎల్ఓలతో కలిసి సవరించాలని సూచించారు. మరణించిన వారి, డూప్లికేట్ ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించి జాబితాను పారదర్శకంగా రూపొందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాటి కృష్ణ, బైకాని ఓదేలు, జంగాలపల్లి సర్పంచ్ ముడతనపల్లి మోహన్, కాకులమర్రి ప్రదీప్ రావు, ఎండీ వలి బాబా, కాసిందేపేట సర్పంచ్ అమర్ సింగ్, అనుముల సురేష్, శ్రీనివాసరెడ్డి, కవంపల్లి బాబు, పులుసం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# విజన్ ఆంధ్ర కథనానికి స్పందించిన అధికారులు

## గోదుమవాగు వంతెనపై కొత్త రోడ్డు



కొత్తగూడెం బ్యూరో, జూలై 01 (విజన్ ఆంధ్ర):రామవరం - కొత్తగూడెం ప్రధాన రహదారిలోని గోదుమవాగు వంతెనపై ఏర్పడిన ప్రమాదకర గుంతల సమస్యను వెలుగులోకి తెచ్చిన విజన్ ఆంధ్ర కథనానికి అధికారులు స్పందించారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఈ మార్గాన్ని వినియోగిస్తున్న నేపథ్యంలో వంతెన భద్రతపై చర్యలు చేపట్టారు. వంతెనపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ప్రమాదాల భయం నెలకొన్న విషయం కథనంలో ప్రధానంగా ప్రస్తావించబడింది. దీనిపై స్పందించిన సంబంధిత శాఖ అధికారులు దెబ్బతిన్న రహదారి భాగాన్ని పూర్తిగా తొలగించి, కొత్తగా రహదారి నిర్మాణ పనులు ప్రారంభించారు. కేవలం తాత్కాలిక మరమ్మతులకు పరిమితం కాకుండా శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారంలో 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ కూడా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సమస్య తీవ్రతను ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఎంపీకి వినతిపత్రం సమర్పించి చర్యలు వేగవంతం అయ్యేలా కృషి చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన మీడియా కథనానికి స్పందిస్తూ అధికారులు చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# బకాయిలు విడుదల చేయాలి మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా




ములుగు జూన్ 30;విజన్ ఆంధ్ర ప్రతినిధి తొమ్మిది నెలల అల్పాహారం బకాయిలు వెంటనే విడుదల చేయాలని, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం రద్దు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం కలెక్టరేట్, డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన రూ. 10 వేల వేతన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ, ఏళ్ల తరబడి పోరాడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు.

# గిరిజన విద్యార్థుల భవితకు బాటలు

## మారుమూల పాఠశాలల్లో ఐటీడీఏ పీవో ఆకస్మిక తనిఖీ

చర్ల, జూన్ 30 (విజన్ ఆంధ్ర): మారుమూల గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ క్షేత్రస్థాయిలో వినూత్న రీతిలో పర్యవేక్షణ చేపట్టారు, కార్యాలయాలకే పరిమితం కాకుండా, దట్టమైన అటవీ ప్రాంతాల్లోని గిరిజన ఆవాసాలకు స్వయంగా వెళ్లడం ద్వారా ఆయన తన నిబద్ధతను చాటుకుంటున్నారు, విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయంఛత్తీస్గఢ్ సరిహద్దులో ఉన్న చెన్నాపురం, ఉయ్యాల మడుగు వంటి మారుమూల అటవి గ్రామాల్లోని జీపీఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు, అధికారుల పర్యటన అనగానే ఏదో మొక్కుబడిగా సాగుతుందన్న భావనను పటాపంచలు చేస్తూ పీ ఓ రాహుల్ స్వయంగా ఉపాధ్యాయుని పాత్ర పోషించారు, తరగతి గదిలో విద్యార్థుల మధ్య కూర్చుని, 'ఉద్దీపకం' వర్క్ బుక్ లోని అంశాలను, ప్రాథమిక గణిత ప్రక్రియలను ఎంతో ఓపికతో, సులభంగా అర్థమయ్యేలా వివరించారుపిల్లల అభ్యాసన తీరును గమనించిన ఆయన, కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా ప్రతి విద్యార్థి ప్రాథమిక అక్షరాస్యతలో పట్టు సాధించేలా చూడాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు, తరగతి గదిలో విద్యార్థుల చేత స్వయంగా బోర్డుపై రాయిస్తూ వారిలోని సృజనాత్మకతను మరియు లోపాలను స్వయంగా తెలుసుకోవడం పట్ల స్థానికులు, ఉపాధ్యాయులు ఆయన నిబద్ధతను కొనియాడుతున్నారుముఖ్యంగా అక్షరాస్యత పునాది బలంగా ఉండాలని, ఇందుకోసం 'ఉద్దీపకం' వర్క్ బుక్ నిర్వహణను ప్రతి ఉపాధ్యాయుడు వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు, విద్యార్థుల హాజరు శాతం పెంపునకు ప్రత్యేక చొరవ చూపాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు, క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూలంగా వింటూనే, చెన్నాపురం పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని, తక్షణమే అదనపు ఉపాధ్యాయుని నియమిస్తామని హామీ ఇవ్వడం ఆయన పరిపాలనా దక్షతకు నిదర్శనందుర్భేద్యమైన అడవుల్లో ఉన్న మారుమూల గ్రామాలకు సైతం వెళ్ళి గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన చూపిస్తున్న శ్రద్ధ, ఆ విద్యార్థుల కళ్లలో కొత్త ఆశలను చిగురింపజేస్తోంది, ఈ పర్యటనలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మూడు రెట్లు కి పైగా పెరిగిన భీమ్ పేమెంట్స్ యాప్ లావాదేవీలు

అదిలాబాద్, జూన్ 30 ( విజన్ ఆంధ్ర ) : నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్ బీఎస్ఎల్) నుంచి వచ్చిన భీమ్ పేమెంట్స్ యాప్ గత 12 నెలల్లో బలమైన వృద్ధిని నమోదు చేసింది. ఈ సందర్భంగా ఎన్పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్బీఎస్ఎల్) మేనేజింగ్ డైరెక్టర్ లలిత నటరాజ్ మాట్లాడుతూజూన్ 2025 నుండి మే 2026 వరకు ఈ యాప్లో జరిగిన లావాదేవీల పరిమాణం మూడు రెట్లకు పైగా పెరిగిందని, యాప్లో నెలవారీ లావాదేవీల సంఖ్య జూన్ 2025లో 7.964 కోట్ల (79.64 మిలియన్లు) నుండి మే 2026 నాటికి 24.4 కోట్ల (244 మిలియన్లు) లావాదేవీలకు పెరిగిందన్నారు. మే 2026లో ఈ వేదిక ద్వారా మొత్తం రూ. 26,952 కోట్ల విలువైన లావాదేవీలు ప్రాసెస్ చేయబడ్డాయి. ఇది దేశవ్యాప్తంగా రోజువారీ చెల్లింపుల కోసం డిజిటల్ చెల్లింపుల వినియోగం పెరుగుతున్నదానికి నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు.
తెలంగాణలో భీమ్ పేమెంట్స్ యాప్ వృద్ధి దేశవ్యాప్తంగా కనిపిస్తున్న ధోరణిని ప్రతిబింబిస్తోందన్నారు. జూన్ 2025 నుండి మే 2026 వరకు లావాదేవీల పరిమాణం మూడు రెట్లు పెరిగింది. మే 2026లో రాష్ట్రంలో ఈ వేదికపై జరిగిన వ్యాపారుల (మర్చంట్) లావాదేవీలలో కిరాణా సరుకుల విభాగం 23.9 శాతం వాటాతో అగ్రస్థానంలో నిలిచింది.



ఆ తర్వాత ఫుడ్ అవుట్లెట్లు 18.1 శాతం మరియు క్విక్ కామర్స్ 11.6 శాతం వాటా సాధించాయన్నారు. ఇతర ముఖ్యమైన విభాగాల్లో డెయిరీ మరియు బేకరీలు (3.2శాతం), ఇంధన కేంద్రాలు (2.8 శాతం ), ఈ-కామర్స్ (2.2 శాతం ), మరియు ప్రభుత్వ సేవలు (2.0 శాతం) ఉన్నాయని, ఇవి రోజువారీ ఖర్చుల్లో డిజిటల్ చెల్లింపుల ప్రాధాన్యం మరింత పెరుగుతున్నదాన్ని సూచిస్తున్నాయన్నారు. అలాగే, రాష్ట్రంలో యూపీఐ లైట్ మరియు రూపే క్రెడిట్ కార్డ్ ఆన్ యూపీఐ వంటి వినూత్న చెల్లింపు సౌకర్యాల వినియోగం కూడా పెరుగుతోందని, ఇది వినియోగదారులు మరింత సులభమైన, నిరంతరాయమైన మరియు క్రెడిట్ ఆధారిత చెల్లింపు ఎంపికలను ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారని సూచిస్తోందన్నారు. తెలంగాణలో భీమ్ పేమెంట్స్ యాప్ సాధించిన బలమైన వృద్ధి, డిజిటల్ చెల్లింపులు ప్రజల రోజువారీ జీవితంలో మరింతగా భాగమవుతున్నాయనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ముఖ్యంగా, కిరాణా సరుకులు, ఫుడ్ అవుట్లెట్లు మరియు క్విక్ కామర్స్ వంటి విభాగాల్లో జరుగుతున్న లావాదేవీలు ఈ వృద్ధికి ప్రధాన కారణంగా ఉండటం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. ఇది సాధారణ రోజువారీ ఖర్చుల కోసం డిజిటల్ చెల్లింపుల వైపు వినియోగదారులు మరింతగా మొగ్గు చూపుతున్నారని సూచిస్తోంది. వినియోగదారులు మరింత సౌకర్యవంతమైన చెల్లింపు అనుభవాలను స్వీకరిస్తున్న ఈ సమయంలో, ప్రతి ఒక్కరికీ సులభమైన, నిరంతరాయమైన మరియు అందుబాటులో ఉండే పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై మేము దృష్టి సారిస్తున్నాము" అని తెలిపారు.

# రెండు రోజుల్లో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలి

## ఓటర్లకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,

నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జూన్ 30 జిల్లా లోని ప్రతి ఓటరికి బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓలు) ద్వారా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని రానున్న రెండు రోజుల్లో తప్పనిసరిగా పూర్తిచేయాలని నాగర్కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తహసీల్దార్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నాగర్కర్నూల్ కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసీల్దార్లతో జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల సేకరణ పురోగతిపై మండలాల వారీగా పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయాలని, ఈ ప్రక్రియను రానున్న రెండు రోజుల్లో పూర్తిచేయాలని, స్థానికంగా ఉండే రాజకీయ పార్టీల ప్రతినిధుల సహాయ సహకారాలను తీసుకొని ప్రక్రియను వేగవంతంగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఫారాలు పంపిణీ చేయడమే కాకుండా, వాటిని సక్రమంగా పూరించి నిర్ణీత గడువులోగా తిరిగి స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లకు ఫారం నింపే విధానం, అవసరమైన పత్రాల వివరాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. జిల్లాలో అర్హత కలిగిన ఓటరు కూడా ఈ ప్రక్రియకు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి బీఎల్ఓ రోజువారీ పురోగతిని సంబంధిత తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా నమోదు ప్రక్రియలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైనదని, ఓటరు జాబితాను సంపూర్ణంగా, ఖచ్చితంగారూపొందించేందుకు రెవెన్యూ, ఎన్నికల శాఖ అధికారులు సమన్వయంతోపనిచేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా, వేగవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా 7,31,632 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు 4,82,116 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారంలను బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయడం జరిగిందని, జిల్లాలో 65.9 శాతం పంపిణీ ప్రక్రియ పూర్తి అయిందని రానున్న రెండు రోజుల్లో 100% పంపిణీ ప్రక్రియను పూర్తి చేసి ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేసిన వెంటనే తీసుకొని రోజువారీగా డేటాను ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, డిఆర్ఓ పాండు,ఆర్డీవోలు, బన్సీలాల్, జనార్ధన్ రెడ్డి, యాదగిరి తహసీల్దార్లు, ఎన్నికల శాఖ అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవలందించాలి

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 30 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ ఉద్యోగులు నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజలకు సేవలు అందిస్తేనే ఉద్యోగానికి సార్థకత ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం డీఆర్ఓ ఎం. సూర్యప్రకాష్, డి. సెక్షన్ సూపరింటెండెంట్ డి. మదన్ మోహన్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వీరిద్దరూ జిల్లాకు మంచి సేవలందించారని కొనియాడారు. మదన్ మోహన్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో సుదీర్ఘ సేవలు అందించారని తెలిపారు. నిస్వార్థంగా ప్రజలకు సేవలందించడం ప్రతి ఉద్యోగి లక్ష్యం కావాలని, యువ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ చేసిన అధికారులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అరుణాచల్లో చైనా చొరబాట్లు మీడియా కథనాలను తోసిపుచ్చిన ఆర్మీ

న్యూఢిల్లీ,జూన్30 చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ అరుణాచల్ ప్రదేశ్లో చొరబాట్లకు పాల్పడిందని, అక్కడ సైనిక శిబిరాలను ఏర్పాటు చేసిందని కొన్ని కథనాలు ప్రచారం కావడంతో, వాటిని భారత సైన్యం తోసిపుచ్చింది. ఆ కథనాల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేసింది. అదంతా ఎలాంటి ఆధారం లేకుండా జరుగుతోన్న అసత్య ప్రచారమని వెల్లడించింది. మీడియా కథనాల ప్రకారం.. అరుణాచల్ ప్రదేశ్ లోని తక్సింగ్ ప్రాంతంలోని నాహ్ ట్రైబల్ గ్రూప్నకు చెందిన నాహ్ వెల్ఫేర్ సొసైటీ .. ప్రభుత్వ అధికారులకు గతంలో ఒక వినతి ప్రతాన్ని సమర్పించింది. భారత్-చైనా సరిహద్దు సమీపంలో పీఎల్ఏ శిబిరాలను ఏర్పాటు చేసిందని అందులో ఆరోపించింది. గత 10- 15 సంవత్సరాలుగా చైనా సైనికులు తక్సింగ్ సరిహద్దు వెంట చొరబాట్లను క్రమంగా విస్తరిస్తున్నారని పేర్కొంది. వేట, పశువుల మేత, అటవీ ఉత్పత్తుల సేకరణ కోసం స్థానికులు ఉపయోగించే ప్రదేశాల్లో రోడ్లు, వంతెనలు, సైనిక శిబిరాలను నిర్మించారని ఆరోపించింది.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 30,(విజన్ ఆంధ్ర)జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న నైపుణ్య అభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే చర్యలలో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను సందర్శించారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుందని, ఈ క్రమంలో చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ



ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ తో కలిసి మునిసిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణం, పైప్ లైన్ల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంలో పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి ఫిజిక్స్ సబ్జెక్టులో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 3, 4, 11 వార్డులలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి పరిశీలించారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన తర్వాత సేకరించాలని, ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీ నాటికి పూర్తి చేసి ప్రతి రోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



సూర్యాపేట జూన్ 30:(విజన్ ఆంధ్ర)బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పోలోజు మహేష్ చారి డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ పిలుపు మేరకు సూర్యాపేటలో కళాశాలల బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రూ. 8,500 కోట్ల బకాయిలను విడుదల చేసి ఇంటర్ నుంచి ఉన్నత విద్య వరకు అర్హులైన ప్రతి విద్యార్థికి స్కాలర్‌షిప్‌లు అందించాలని కోరారు. బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌ను మరింత ఉధృతం చేసి ఐదు లక్షల మంది విద్యార్థులతో భారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి సాయి తేజ, కల్లూరు అభి, రిషి, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రవీణ్ కు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



హనుమకొండ బ్యూరో,హన్మకొండ జిల్లా ప్రతినిధి జూన్ 30 (విజన్ ఆంధ్ర )వరంగల్ ఆఫీసర్స్ క్లబ్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి గా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ ను సీనియర్ జర్నలిస్టులు వెంకట్ కందికట్ల,శోభన్ బాబు లు మంగళ వారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే ఇచ్చి అభినందనలు తెలియజేస్తూ,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో క్లబ్ అభివృద్ధికి నా సహాయ సహకారాలు అందిస్తానని,ముఖ్యంగా ఈ రోజు నాకు అభినందనలు తెలియజేయడానికి వచ్చిన మీడియా మిత్రులు వెంకట్ కందికట్ల,శోభన్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమకారులభూపోరాటాన్ని విజయవంతం చేయాలి



నారాయణపేట, జూన్, 30 (విజన్ ఆంధ్ర) జూలై 2న నిర్వహించే ఉద్యమకారుల భూ పోరాటానికి ఉద్యమకారులు,ప్రజలు,యువత భారీ ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నారాయణపేట జిల్లా టిఆర్ఎస్ యూత్ నాయకులు మనోజ్ గౌడ్, ఉద్యమ నాయకుడు శివశంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలనిఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ఉద్యమకారులకు పంపిణీ చేస్తామని హెచ్చరించారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు, పెన్షన్,ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తరహాలోనే తెలంగాణలో ఉద్యమకారులను గుర్తించాలన్నారు. 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి,ఇంటి నిర్మాణానికి 20 లక్షల ఆర్థిక సహాయం,గుర్తింపు కార్డులు, నెలవారీ పెన్షన్ తో పాటు ప్రభుత్వ రంగాల్లో తగిన రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల కోసం పోరాటం చేస్తున్న కవితక్క కు మద్దతుఉద్యమకారులు భూ పోరాటాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు మార్కెట్ రవి కుమార్,వెంకటయ్య పాల్గొన్నారు. చీజ్1 విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ యూత్ నాయకులు

## పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా అయిజ పిఎచ్ సి.ని సందర్శించిన

### జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సంధ్యా కిరణ్మయి



అయిజ జూన్ 30(విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని పిఎచ్ సి ని జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సంధ్యా కిరణ్మయి సందర్శించారు. మంగళవారం అయిజ పట్టణంలో పీహెచ్సీలోని హైరిస్క్ ప్రదేశం అయినా బుడగ జంగాల కాలనీ సందర్శించి పల్స్ పోలియో కార్యక్రమంలో ఏ విధంగా వేశారు. పిల్లలకు పిల్లల చేతి వేలికి మార్కు వేశారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రామలింగారెడ్డి, ఎం పి హెచ్ ఈ ఓబులేష్, ఎంఎల్ హెచ్ పి శివతేజ, ఆశ నాగబాల పాల్గొన్నారు.

## వరంగల్ ఆఫీసర్స్ క్లబ్ ఎన్నికల్లో డాక్టర్ ప్రవీణ్ ఘన విజయం

### 144 ఓట్ల భారీ మెజార్టీతో క్లబ్ కార్యదర్శిగా చరిత్ర సృష్టించిన ఘనుడు...

### డాక్టర్ ప్రవీణ్ కు అభినందనల వెల్లువ



హన్మకొండ జిల్లా ప్రతినిధి జూన్ 30 ( విజన్ ఆంధ్ర ) వరంగల్ ఆఫీసర్స్ క్లబ్ ఎన్నికల్లో కార్యదర్శి పదవికి పోటీ చేసిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించారు. పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వరంగల్ ఆఫీసర్స్ క్లబ్ ఎన్నికల్లో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ తన సమీప అభ్యర్థి పై 144 ఓట్ల మెజార్టీతో క్లబ్ కార్యదర్శిగా ఘనవిజయం సాధించారు. హోరా హోరీగా సాగుతది అనుకున్న క్లబ్ కార్యదర్శి ఎన్నికల్లో ఊహించని విధంగా డాక్టర్ ప్రవీణ్ తెరపైకి వచ్చి క్లబ్ కార్యదర్శిగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. ఈ విజయంతో గతంలో ఆఫీసర్స్ ఎన్నికల్లో గొప్పగా డాక్టర్ ప్రవీణ్ విజయం సాధించారని ప్రముఖులు కొనియాడారు. ఆఫీసర్స్ క్లబ్ ఎప్పటికీ "ఫిట్"గా, ఆరోగ్యంగా ఉండాలన్నదే నా ధ్యేయం కార్యదర్శి ప్రవీణ్ఆఫీసర్స్ క్లబ్ ఎన్నికల్లో కార్యదర్శి గా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ క్లబ్బు అంటే టైం పాస్ కోసం వచ్చిపోయే విధానం కాకుండా, క్లబ్బు కు వచ్చే ప్రతి ఒక్క సభ్యుడి ఆరోగ్యం కోసం ఇప్పటినుండి ఆరోగ్యకరమైన ఆహ్లాదాన్ని పెంచే విధంగా క్లబ్ ను అన్ని విధాలుగా సభ్యుల ఆరోగ్యం, మరియు ఫిట్నెస్ కోసం అవసరమైన ప్రణాళికను డైట్ విధానాన్ని సభ్యులకు ఏర్పాటు చేస్తామని డాక్టర్ ప్రవీణ్ అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే విధంగా ఆఫీసర్స్ క్లబ్ సభ్యుల అభ్యున్నతి కోసం, హక్కుల కోసం, ముఖ్యంగా ఆరోగ్యం కోసం పాటుపడతానని, ఆఫీసర్స్ క్లబ్ కార్యదర్శిగా నన్ను అత్యధిక మెజార్టీతో ఎన్నుకున్న క్లబ్బు సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.

## విశిష్ట సేవలకు వీడ్కోలు..



సూర్యాపేట జూన్ 30:(విజన్ ఆంధ్ర)విధి నిర్వహణలో నిబద్ధతతో సేవలందించిన ఉద్యోగులకు ఉద్యోగ విరమణ అనేది గౌరవప్రదమైన ఘట్టమని సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ వి. సునీత అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ఉద్యోగ విరమణ పొందిన ఏడీసీ ఎం.ఏ. రజాక్, కండక్టర్లు ఎం.డి. మునీర్, ఎం.ఎస్. రావు, డ్రైవర్ సోమ శ్రీనివాస్‌లకు ఏర్పాటు చేసిన వీడ్కోలు, సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు తమ సుదీర్ఘ సేవాకాలంలో సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. వారి సేవలు ఆర్టీసీకి ఆదర్శప్రాయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు సుంకరి శ్రీనివాస్, ఏకాంబరం, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయవృత్తికిలక్ష్మారెడ్డి సేవలుచిరస్మరణీయం



ఊట్కూర్, జూన్ 30 (విజన్ ఆంధ్ర) మాజీ జిల్లా గౌరవాధ్యక్షులు హెచ్ఎం ఎంలక్ష్మారెడ్డి చేపట్టిన సేవలు ఉపాధ్యాయ వృత్తికి చిరస్మరణీయమని మాజీ జెడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, పి ఆర్ టి యు నారాయణపేట జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్ధన్ రెడ్డి, జిహెచ్ఎం కుసుమ కొనియాడారు. మంగళవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో దివంగత హెచ్ఎం లక్ష్మారెడ్డి ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊట్కూర్ మండలంలో ఉపాధ్యాయుల సేవలో నిరంతరం కృషి చేశారని విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న నాయకత్వం వారు చూపిన బాటలోనే పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు బలహీన వర్గాల విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సంఘం పాటుపడుతుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు కోరం గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి గౌరవ అధ్యక్షులు ఫజల్,జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ సీనియర్ ఉపాధ్యాయులు గుర్నాథ్,నారాయణ,లక్ష్మారెడ్డి, ఆనంద్ సుజాత,పద్మావతి, శ్రీవిద్య, శశిరేఖ రాజేశ్వరి,సత్యపాల్,ఆనంద్,భాస్కర్ గోపాల్, ఆంజనేయులు,శివరాజ్,సలాం మహేష్,వెంకటప్ప, బన్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనువిందు చేసిన చారిత్రాత్మక నాటకం "ఆర్య చాణక్య" ప్రదర్శన

హైదరాబాద్ జూన్ 2026, విజన్ ఆంధ్ర ప్రతి నెలా ప్రేక్షకుడి వినోదం కోసం నాటకాల ప్రదర్శన చేస్తూ నటీ, నటులను ప్రోత్సహిస్తూ ఆనందపడేలా చేస్తూ,అదే బాట, అదే మాటగా భావిస్తూ ముందుకు సాగుతున్న ప్రఖ్యాత "రసరంజని" హైదరాబాద్ సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న నాటక సంస్థ, ఆధునిక ప్రయోగాత్మక నాటకాలను ప్రోత్సహించి, ప్రదర్శించడంలో ప్రసిద్ధి చెందింది. "రసరంజని" ఆధ్వర్యంలో మహతి కళా విపంచి హైదరాబాద్ వారి నిర్వహణలో చారిత్రాత్మక నాటకం "ఆర్య చాణక్య" ను కళాకారులు రసరమ్యంగా ప్రదర్శించి ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు, ప్రశంశలను అందుకున్నారు. సోమవారం సాయంత్రం రవీంద్రభారతి మెయిన్ హాల్, సైఫాబాద్, హైదరాబాద్. లో ప్రదర్శించిన ఈ చారిత్రాత్మక నాటకాన్ని కంచర్ల సూర్య ప్రకాశరావు రచించగా, ప్రఖ్యాత దర్శకుడు, నటుడు ఉప్పలూరి సుబ్బరాయ శర్మ దర్శకత్వం వహించారు. కనువిందు చేస్తూ ప్రతి పాత్రకు కలకారులు ప్రాణం పోసి తమ అద్భుతమైన కళా ప్రతిభను కనబరుస్తూ ప్రదర్శించిన ఈ "ఆర్య చాణక్య" నాటకాన్ని చూడడానికి పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు, సీనియర్ కళాకారులు హాజరై కళాకారులను ప్రశంశించి అభినందించారు.




## CITU ఆధ్వర్యంలో MRO మోతి సింగ్ కి వినతిపత్రం ఇస్తున్న భవన నిర్మాణ కార్మికులు

విజన్ ఆంధ్ర దుబ్బాక రిపోర్టర్ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు. సహజ మరణానికి రూ. 5 లక్షలకు పెంచాలిసిద్ధిపేట జిల్లా దుబ్బాక తహశీల్దార్ కార్యాలయం ముందు జ×ుఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్ మొతిసింగ్ గారికి వినతిపత్రం ఇస్తున్న భవన నిర్మాణ కార్మికులు అనంతరం జ×ుఖ సిద్ధిపేట జిల్లా కోశాధికారి జి. భాస్కర్ మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం,సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ మూడు స్కీములను ట్రెయిల్ బ్లైజర్ అనే బ్రోకర్స్ సంస్థ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ ట్రెయిల్ బ్లైజర్ అనే బ్రోకర్స్ సంస్థకు ఇవ్వడాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేని సిఎస్సి హెల్త్ టెస్టులు చేస్తూ రూ. 750 కోట్లకు పైగా ఆ సంస్థకు ఇచ్చి వెల్ఫేర్ బోర్డు సెస్సు నిధులను దుబారా చేస్తున్నారని విమర్శించారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని వెంటనే నియమించాలని అన్నారు. ఈ సంవత్సరంలో కార్మికులకు చెల్లించిన నష్టపరిహారాలు రూ. 140 కోట్లు మాత్రమేనని సుమారు రూ. 200 కోట్లు ఇన్సూరెన్స్ కంపెనీలు దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. బోర్డు నుండి డేటా ఇవ్వలేదని సాకు చూపి వేలాది మంది కార్మికులకు నష్టపరిహారాలు ఇవ్వకుండా ఆఫీసుల చుట్టూ తిప్పుకొని వందల కోట్లు ఇన్సూరెన్స్ కంపెనీలు దోచుకుంటున్నాయనీ విమర్శించారు. వివాహ కానుక, ప్రసూతి కానుక,హాస్పిటల్ ఖర్చులు,దహన సంస్కారాల ఖర్చుల వంటి తదితర స్కీములను ప్రభుత్వం,బోర్డు అధికారులు



అనేక కారణాలు చూపి కార్మికులకు అందకుండా చేస్తున్నారనీ,నష్టపరిహారాలకు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలనీ,రెన్యువల్ కాని 13 లక్షల మంది కార్మికుల లేబర్ కార్డులను యుద్ధప్రాతిపదికన రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. 55 సంవలు నిండిన కార్మికులకు బోర్డు ద్వారా పెన్షన్ నెలకు రూ. 6,000/-లు, పిల్లల చదువులకు స్కాలర్షిప్ లు గృహ వసతి, అడ్డాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనీ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మాడవోయిన నాగరాజు, కార్యదర్శి చెట్టి శ్రీనివాస్, కార్మికులు వీణ సాజిద్, దుద్దెడ నాగరాజు, కృష్ణాహరి, వెంకటేశ్, కంపే ఎల్లయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

### ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జూన్ 30 తాడూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ాజూవఎఖుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ "ా×=) కార్యక్రమంలో భాగంగా ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, బిఎల్వోలు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాన్ని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓకు అందజేసేలా ప్రజలకు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని పక్షంలో ఓటరు జాబితాలో పేరు నమోదు కాకపోవచ్చనే అంశాన్ని ప్రతి కుటుంబానికి స్పష్టంగా వివరించాలని బీఎల్ఓలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తిస్థాయిలో విజయవంతం చేయడం ప్రతి అధికారికి బాధ్యత అని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గడ్డం విజయ్ నివాసానికి వెళ్లి బీఎల్ఓ విజయ ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల సేకరణ, ప్రజలకు అవగాహన కల్పిస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బీఎల్ఓలతో నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయిలో ఇలా పంపిణీ చేస్తున్నారు



ఎలా అవగాహన కల్పిస్తున్నారనే విధానంపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ......, ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయడమే కాకుండా, వాటిని ఎలా నింపాలి, ఏయేాలమ్‌లలో ఏ వివరాలు నమోదు చేయాలి, ఎలాంటి ఆధార పత్రాలు జత చేయాలి, పూర్తి చేసిన ఫారాలను ఎప్పటిలోగా బీఎల్ఓలకు తిరిగి అందజేయాలి అనే విషయాలను ప్రజలకు ఓర్పుతో, స్పష్టంగా వివరించాలని, ప్రజల్లో ఎలాంటి అపోహలు, సందేహాలు లేకుండా అవగాహన కల్పించడం బీఎల్ఓల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఎవరైనా ఇంటి వద్ద అందుబాటులో లేకపోతే మరోసారి వెళ్లి ఫారాలను అందజేయాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా ఈ ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని ఆదేశించారు. కొత్తగా అర్హత పొందిన యువత, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు సహా ప్రతి అర్హుడికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అక్కడి ఓటర్లతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి బీఎల్ఓలు అందజేసిన ఎన్యూమరేషన్ ప్రొఫార్మాను ఎలా నింపుతారు, ఫారంలో ఏ వివరాలు నమోదు చేయాలి, అవసరమైన పత్రాలు ఏమిటి, పూర్తి చేసిన ఫారాలను ఎప్పటిలోగా బీఎల్ఓలకు అందజేస్తారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని గడువులోపు ఫారాలను సమర్పించాలని, ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, అందులో ప్రతి అర్హుడి పేరు ఉండడం అత్యంత అవసరమని అందుకే ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి బీఎల్ఓ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ నిర్దేశించిన గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల నాగమణి అనే మహిళ జిల్లా కలెక్టర్‌ను కలిసి తనకు ప్రస్తుతం పూరిగుడిసె మాత్రమే ఉందని, ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని, తన కుటుంబానికి కూడా ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆమె సమస్యను ఓపికగా విన్న జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, పూరిగుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన ప్రతి కుటుంబానికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలో కచ్చితంగా గృహం మంజూరు అవుతుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి మంజూరు ఉత్తర్వులు వచ్చిన వెంటనే గృహ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసుకునేలా ముందస్తుగా సిద్ధంగా ఉండాలని ఆమెకు కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట తాడూరు మండల తహసీల్దార్ రామకృష్ణ, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ అధికారులు, బూత్ లెవల్ అధికారిని విజయా తదితరులు జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి

## దివ్యాంగులకు త్రిచక్రవాహనాలను పంపిణీ

**-జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం**

**-మంత్రి జూపల్లి కృష్ణారావు**

గద్వాల జూన్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)ఇందిరమ్మ రాజ్యమే ధ్యేయంగా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి అధికారులు ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు మంత్రికి శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మంత్రి మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొమ్మిది మంది దివ్యాంగులకు త్రిచిక్రవాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రసంగిస్తూ ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, వాట్సప్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేసినా పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు సేవకులుగా ఉండి పని చేస్తేనే ప్రజా పాలనకు సార్థకత ఉంటుందన్నారు. ఏ స్థాయి వ్యక్తులు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చినా వారిని గౌరవప్రదంగా ఆహ్వానించి, సావధానంగా వారు చెప్పేది విని వాటిని వారం రోజుల్లోగా పరిష్కరించాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ నుంచి ప్రజలకు కమ్యూనికేషన్ పెరిగేందుకు హెల్ప్ డెస్క్ మాదిరి రెండు ఫోన్ నెంబర్స్ కేటాయించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల వారీగా సంబంధిత అధికారులు తమ పనితీరును, చేపట్టిన అభివృద్ధి పనులను గురించి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందించారు. భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సంబంధిత రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను కూడా పరిష్కరించి సంబంధిత ప్రజలకు లబ్ధి చేకూరేలా






పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఈ సీజన్లో ప్రభుత్వం సూచించిన వరి వంగడాలనే రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. క్లస్టర్ల వారీగా ఏఈవోలు తమ పరిధిలోని రైతులకు వ్యవసాయ శాఖకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని చేరవేసేందుకు రైతుల ఫోన్ నెంబర్లతో వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగ విశేషాలను షేర్ చేయాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆర్డీఎస్ పరిధిలోని మల్లమ్మ కుంట రిజర్వాయర్ సామర్థ్యాన్ని నాలుగైదు టీఎంసీలకు, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. అమృత్ పథకం ద్వారా జిల్లాలో చేపట్టిన తాగునీటి పనులను సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు పనులను వేగవంతం చేయాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో అక్షరాస్యతను పెంచేందుకు ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతల నివారణకు మహిళ, రైతు సంఘాలను భాగస్వాములను చేస్తూ ప్రజలకు అవగాహన కలిగేలా సాంస్కృతిక శాఖ ద్వారా కృషి చేస్తామన్నారు.

ల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేశామన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించడమే కాక అక్కడ సిబ్బంది మెరుగైన పని తీరు కనబరిచేలా పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళాలను నిర్వహించి రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను ఇప్పించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేయించి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయిస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా తమ అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గద్వాలలో రూ.10 కోట్ల నిధుల అంచనాతో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులు పూర్తయ్యేందుకు అవసరమైన అదనపు నిధులను మంజూరు చేయించి త్వరలోనే ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో మొదట పంపు హౌస్ ల నిర్మాణం పూర్తి చేస్తే గద్వాల పట్టణానికి పూర్తిస్థాయిలో తాగునీటిని అందించడానికి వీలవుతుందన్నారు. జిల్లాలో పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులతో కలిసి ముందుకెళ్తున్నానన్నారు. రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి సహకార సంస్థ చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ జిల్లాలో అమ్మాయిలు చదువు మధ్యలోనే ఆపేసే పరిస్థితులు ఉండరాదు అంటే పెద్ద ఎత్తున జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, ఎస్సీ, బీసీ వసతి గృహాలలో సీట్ల సంఖ్యను పెంచాలని కోరారు. జిల్లాలో గొర్రెల కాపరులకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలన్నారు. ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్లు హనుమంతు, దొడ్డప్ప, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు సర్కార్ ఊతం: ప్రకాష్ గౌడ్

**ప్రజా భవన్‌లో వైభవంగా 14 వేల ఇందిరమ్మ చీరల పంపిణీ తరలివచ్చిన మహిళా లోకం**



గండిపేట, జూన్ 30(విజన్ ఆంధ్ర):మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని శ్రీ ప్రకాష్ గౌడ్ అన్నారు. మంచిరేవుల ప్రజా భవన్‌లో నిర్వహించిన 14,000 ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. మహిళల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే లక్ష్యంగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. అనంతరం మహిళలకు ఆయన స్వయంగా చీరలను అందజేశారు. ఈ వేడుకకు నియోజకవర్గ పరిధిలోని మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్థానిక నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధ్యతలకు వీడ్కోలు..

సూర్యాపేట జూన్ 30:(విజన్ ఆంధ్ర)ఉద్యోగ జీవితం ముగిసినా సమాజానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని ఎస్సీ వెల్ఫేర్ అధికారి దయానందరాణి, డీఈవో అశోక్ కుమార్ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజెడ్ ఫంక్షన్ హాల్‌లో డీటీడీవో అధికారి కొమ్ము శంకర్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు, సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొమ్ము శంకర్ తన ఉద్యోగ జీవితంలో నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నెల, సూర్య, వినీల, వసతి గృహ సంక్షేమ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి చర్యలు చేపట్టాలి: కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): దళిత సామాజిక వర్గాల అభ్యున్నతికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ సంఘాల ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెల 15 న నిర్వహించిన సమావేశంలో ప్రతినిధులు ప్రస్తావించిన వివిధ సమస్యలు, అభ్యర్థనలపై శాఖల వారిగా సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే సమస్యల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని స్పష్టం చేశారు. అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, లేబర్ కార్డ్స్ అందజేత వంటి అంశాలపై అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు అందించిన ఆర్థిక సహాయం వివరాలను, ప్రభుత్వ ఎస్సీ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరేలా తీసుకున్న చర్యలను నిశితంగా పరిశీలించాలన్నారు. రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమం, విద్య, వైద్యం తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయి సమస్యలను నిశితంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, రాజేశ్వర్, డీఆర్ఓ స్రవంతి, జెడ్పీ సీఈఓ రవి, డీఆర్డీఓ రవీందర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బీ. సునీత కుమారి, ఈడి మనోహర్, ఇతర శాఖల అధికారులు, ఎస్సీ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి: ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): జిల్లా పోలీసు వ్యవస్థకు సేవలందించి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు ప్రజారక్షణలో విశిష్ట సేవలు చేసి, పోలీసు వ్యవస్థలో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన డిసిఆర్బి ఎస్సై బాకీ, వన్ టౌన్ ఎస్సై ఇసాక్, ఏఆర్ ఎస్ఐ విద్యాసాగర్ అధికారులకు మంగళవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్వానించి, వారి సమక్షంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉండాలని, ప్రతి రోజు వ్యాయామం నిర్వహిస్తూ, కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవిస్తూ ఉండాలని సూచించారు. సంఘవిద్రవశక్తులతో పోరాడడంలో మరియు శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తూ పోలీసు వ్యవస్థకు సుదీర్ఘ కాలం పాటు విశేష సేవలు అందించి మంగళవారం పదవి విరమణ పొందిన డిసిఆర్బి ఎస్సై బాకీ, వన్ టౌన్ ఎస్సై ఇసాక్, ఏఆర్ ఎస్ఐ విద్యాసాగర్ అధికారులకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరిని వేరువేరుగా కుటుంబ సభ్యులతో కలిసి శాలువా పూలమాలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసే అభినందించారు. సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సిబ్బంది



సేవలందించడానికి కారణం ఇంట్లో మహిళల పాత్ర కీలకంగా వ్యవహరించబడుతుందని, వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన పి మౌనిక ఐపీఎస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, సిసి కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాన్ని సందర్శించిన మాజీ మంత్రి జోగు రామన్న



ఆదిలాబాద్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ పట్టణంలోని బంగారిగూడ మైనార్టీ గురుకులాన్ని మాజీ మంత్రి జోగు రామన్న మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఆలోచన విధానంతో నేడు మైనార్టీల పాటు బడుగు బలహీన వర్గాలు పిల్లలు సైతం ఉన్నత విద్యను అందుకోగలుగుతున్నారన్నారు. నేడు డాక్టర్ ఇంజనీర్లుగా మంచి విద్యావంతులుగా గుర్తింపు రావడం జరుగుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో బడుగు, బలహీన వర్గాలు, పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా సుమారు 1000 గురుకులాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆదిలాబాద్ మైనార్టీ గురుకుల భవనం కూడా గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన నిధులతో పూర్తయిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం శిలాఫలకాల కోసం ప్రారంభోత్సవాలు నిర్వహించుకోవడం విచారకరమని విమర్శించారు.

మైనార్టీ గురుకులాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ మంత్రులు, చైర్మన్లు అక్కడి విద్యార్థులు, ఉపాధ్యాయులను కలిసి కనీస వసతులు ఉన్నాయా లేదా అని కూడా తెలుసుకోకుండా వెళ్లిపోవడం బాధాకరమని అన్నారు.సందర్శన సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు గురుకులంలో నెలకొన్న సమస్యలను జోగు రామన్న దృష్టికి తీసుకువచ్చారు. గురుకుల ప్రాంగణంలో స్ట్రీట్ లైట్లు లేకపోవడం, మొక్కలు నాటకపోవడం, చెట్లు లేకపోవడం వంటి కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జోగు రామన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, సాజితుద్దీన్, నారాయణ, సలీమ్ పాషా, అన్నెలా వసంత్, దమ్మాపాల్, బట్టు సతీష్, కుమ్ర రాజు, ఏజాజ్, అశోక్, ఇశ్రాల్, సాజిత్ ఎస్మైల్, చంద్,రాజు, అఫ్రజ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సేవలకు ఘన సత్కారం

### ఉద్యోగ విరమణ పొందిన అధికారులను సన్మానించిన

**-జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

గద్వాల జూన్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ కుటుంబం కంటే సమాజానికే ఎక్కువ సమయం కేటాయించి సేవలందించే వారు పోలీసులేనని, ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని గడుపుతూ ఆరోగ్యవంతమైన, ఆనందమైన జీవితాన్ని కొనసాగించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు సూచించారు.జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ ఎస్సై చంద్రశేఖర్, సివిల్ హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య గౌడ్ , ఎ.ఆర్.ఎస్సై రాజశేఖర్ రెడ్డి, ఏ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ యల్ల శివా చారి లను జిల్లా ఎస్పీ పూలమాలలు, శాలువలు వేసి ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఈ అధికారులు ఎన్నో సవాళ్లు, ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజలకు సేవలందించారని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో అనేక సందర్భాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించడం పోలీస్ సేవా తత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఉద్యోగ జీవితంలో సంపాదించిన అనుభవం, క్రమశిక్షణ, సేవా భావం రాబోయే తరం పోలీసు అధికారులకు ఆదర్శంగా



నిలుస్తాయని తెలిపారు. పోలీసు అధికారులు తమ విధులను విజయవంతంగా నిర్వర్తించడంలో వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని అభినందించారు.ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రతిరోజూ యోగ, వ్యాయామం చేయాలని, కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతూ ఆనందంగా జీవించాలని సూచించారు. అలాగే తమ అనుభవాన్ని కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లలకు మార్గదర్శకంగా అందిస్తూ, వారి అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.రిటైర్మెంట్‌తో పోలీస్ శాఖతో అనుబంధం ముగిసిపోదని, శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి సతీష్ కుమార్, ఎ.ఆర్. డీఎస్పీ టి.నరేందర్ రావు, ఆర్.ఐ అడ్మిన్ నరేష్, గద్వాల్ టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్, సీసీఎస్ ఎస్సై కృష్ణదేవ, సిబ్బంది, ఉద్యోగవిరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడంలో అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా ఇంటర్మీడియేట్ కార్యాలయంలో మ్యాథ్స్ లెక్చరర్ల కు నిర్వహించిన ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీస్తూ, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన బాధ్యత అధ్యాపకులపైనే ఉందన్నారు. కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. ఇందుకోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా నెల రోజుల శిక్షణా తరగతులను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ శిక్షణలో నేర్చుకునే నూతన బోధనా పద్ధతులను తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖ అధికారి జాదవ్ గణేష్ కుమార్, అసోసెట్ ప్రొఫెసర్ టి అరుణ్ కుమార్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఇతర జూనియర్ లెక్చరర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో ఎమ్మెల్యే బిజీ..బిజీ



పాల్వంచ ప్రతినిధి జూన్ 30(విజన్ ఆంధ్ర) ఆవిష్కృతకంగా ఉన్న సమస్యలుకు శాశ్వత పరిష్కారం చూపించేంతవరకు విశ్రమించను అని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దంతల బోర్ ఎస్సీ కాలనీ లో పూర్తయిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు, అనంతరం నాగారం ఎస్సీ కాలనీలో అధికారులతో కలిసి ప్రజలతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తనను నమ్మి అత్యధిక ఓటు వేసి గెలిపించి ప్రజలు ఆశించిన అభివృద్ధి సహకారం చేయటమే తన లక్ష్యమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేర్చడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని, నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్క రహదారులు, డ్రైనేజి నిర్మాణాలపై ప్రత్యేక ద్రుష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. మారుమూల గ్రామాలు, గిరిజన గుంపులును మరింత అభివృద్ధి చేసి చూపెడతానని, సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి, కార్పొరేటర్ అడుసుమిల్లి సాయిబాబా, ఎంపీ డివో.రాజారావు, పి ఆర్ డి ఈ రాజశేఖర్, పి.ఆర్. ఏ ఈ శ్రీనివాసరావు, రూరల్ ఎస్ ఐ సురేష్, సర్పంచ్ సోడే వెంకటరమణ, సిపిఐ జిల్లా సమితి సబ్యులు నిమ్మల రాంబాబు, నాగారం ఉప సర్పంచ్ బానోత్ రంజిత్, చంచలపురి శ్రీను, సాయిలీ శ్రీను, సాయిలీ వెంకన్న, మేకరరాంబాబు, ప్రశాంత్, ప్రేమ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## భారత నూతన ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్

### పదవీ బాధ్యతలు స్వీకరించిన జనరల్ ధీరజ

న్యూఢిల్లీ,జూన్30 భారత సైన్యానికి నూతన అధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. దేశ 31వ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. జనరల్ ఉపేంద్ర ద్వివేది స్థానంలో.. కొత్త ఆర్మీ చీఫ్ కమాండ్ చేపట్టారు. ఆర్మోర్డ్ కార్ప్స్ విభాగం నుంచి ఆర్మీ చీఫ్ పదవిని అధిష్ఠించిన 7వ అధికారిగా ధీరజ్ సేథ్ రికార్డు సృష్టించారు. సౌత్ బ్లాక్ లాన్స్‌లో సైనిక సంప్రదాయాల మధ్య అధికారికంగా కొత్త ఆర్మీ చీఫ్ బాధ్యతలు స్వీకరించారు. 1986లో ఆర్మోర్డ్ కార్ప్స్‌లో కమిషన్డ్ అధికారిగా జనరల్ ధీరజ్ సేథ్ ప్రస్థానం ప్రారంభించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద నిరోధక దళానికి కమాండర్‌గా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఆయనకు ఉంది. సైన్యంలో కీలకమైన సదరన్ కమాండ్, సౌత్ వెస్టర్న్ కమాండ్.. రెండింటికీ ఆర్మీ కమాండర్‌గా ధీరజ్ సేథ్ వ్యవహరించారు. రక్షణ విభాగంలో ఎ÷-లానింగ్, కేపబిలిటీ డెవలప్‌మెంట్‌లో విశేష అనుభవం.. సైన్యం ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారించారు.

## గ్రంథాలయ భవన నిర్మాణం కోసం రెండు కోట్ల 96 లక్షల రూపాయలు మంజూరు

శేరిలింగంపల్లి.జూన్ 30: (విజన్ ఆంధ్ర) శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నూతనంగా చేపట్టబోయే గ్రంథాలయ భవన నిర్మాణం కోసం రూ . 2 కోట్ల 96 లక్షల రూపాయలు మంజూరైన శుభ సందర్భంగా పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేసిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ పి.జీ.వి. రాణి ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నూతనంగా చేపట్టబోయే గ్రంథాలయ భవన నిర్మాణం కోసం రూ . 2 కోట్ల 96 లక్షల రూపాయలు మంజూరు కావడం చాలా సంతోషంగా ఉంది అని, ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా,అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో ,అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని,అందరికీ ఆమోదయోగ్యమైన భవనం ను త్వరితగతిన నిర్మించి, ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని తెలిపారుగ్రంథాలయలు విజ్ఞాన భాండాగారాలు.మనిషికి విజ్ఞానం అందించడంతోపాటు మేధో శక్తిని పదును పెడతాయి.మానసిక వికాసం కలిగించడంలో ప్రముఖ



పాత్ర పోషిస్తాయి అని విజ్ఞానానికి గ్రంథాలయాలు ఆలవాలాలు. ప్రజలందరికీ అవసరమైన వివిధ రకాల పుస్తకాలు, సమాచారం, మరియు విజ్ఞాన సర్వస్వాలు ఒకే చోట భద్రపరిచి, అందరికీ అందుబాటులో ఉంచే ప్రదేశాన్ని 'గ్రంథాలయం' అంటారు. ఇది సమాజంలో నిరంతర విద్యకు, అక్షరాస్యతకు పునాది అని గ్రంథాలయాల ప్రాముఖ్యత:ఇవి చదివే అలవాటును పెంపొందించి, వ్యక్తుల వ్యక్తిగత వికాసానికి తోడ్పడతాయి.పుస్తకాలను కొనుగోలు చేయలేని పేద విద్యార్థులకు, పుస్తక ప్రియులకు ఉచితంగా విజ్ఞానాన్ని అందిస్తాయి.ఏకాగ్రతతో కూడిన అధ్యయనానికి అనువైన ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పిస్తాయి.చరిత్ర, సంస్కృతి మరియు పూర్వకాలం నాటి విలువైన గ్రంథాలను కాపాడి, భవిష్యత్ తరాలకు అందిస్తాయి అని ఆధునిక యుగంలో గ్రంథాలయాలు: మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రంథాలయాలు కూడా ఆధునీకరించబడ్డాయి. నేడు కేవలం ముద్రిత పుస్తకాలకే పరిమితం కాకుండా, డిజిటల్ లైబ్రరీలు (ఙఆస్త్రఝశ్రీ ాఅఎఝతీఅవం) మరియు అంతర్జాల (ఇంటర్నెట్) సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. దీనివల్ల ప్రపంచంలో ఎక్కడ ఉన్న పుస్తకాలను, సమాచారాన్ని అయినా క్షణాల్లో డిజిటల్ రూపంలో చదువుకునే వెసులుబాటు ఏర్పడింది అని, ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తెలిపారుఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ సత్యనారాయణ, జుఔణూాజు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రైతు భరోసా నిధుల విడుదల హర్షం
# వెలిబుచ్చిన అన్నదాతలు

### నడిపల్లి రైతు వేదిక నుండి రైతులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

నిజామాబాద్, జూన్ 30 : ( విజన్ ఆంధ్ర) అన్నదాతకు ఆర్థిక తోడ్పాటును అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ప్రస్తుత ఖరీఫ్ సీజన్-2026 కు సంబంధించి నిధుల విడుదల కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులను మంగళవారం లాంఛనంగా విడుదల చేశారు. సుమారు 73.32 లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను తొమ్మిది రోజుల వ్యవధిలోనే జమ చేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం సదస్సులో మాట్లాడిన ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వర్చువల్ విధానం ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు వేదికల నుండి రైతులు ఎంతో ఆసక్తితో వీక్షించారు. ఇందులో భాగంగానే డిచ్పల్లి



మండలం నడిపల్లి రైతు వేదిక నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి తదితరులు స్థానిక రైతులతో కలిసి పాల్గొన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమ చేయడం పట్ల రైతులు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. రైతు భరోసా నిధులను విడుదల చేసి ఖరీఫ్ పంటల సాగుకు ప్రభుత్వం భరోసా అందించిందని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక అవగాహన సదస్సు సూచన చేసిన డిప్యూటీ కలెక్టర్ మురళి

చర్ల, జూన్ 30 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రాబోయే కాలానికి సంబంధించి గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్ మురళి హాజరై ప్రసంగించారు

ఁసదస్సులో భాగంగా డిప్యూటీ కలెక్టర్ మురళి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులు పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న ఫలాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన తో పాటు ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని ఆయన దిశానిర్దేశం చేశారు, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ద్వారానే గ్రామాలు ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధుల వినియోగం మరియు చేపట్టాల్సిన ప్రాధాన్యత అంశాల గురించి వివరించారు, మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారుతహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రెవెన్యూ మరియు ఇతర అనుబంధ శాఖల మధ్య ఉండాల్సిన



సహకారం గురించి విపులీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఆయన కోరు, ఈ సదస్సులో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది మరియు సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారుఈ సమావేశం ద్వారా రాబోయే కాలానికి గ్రామ పంచాయతీలు అనుసరించాల్సిన వ్యూహాలు మరియు లక్ష్యాలపై అధికారులకు స్పష్టత లభించింది, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చడంలో అందరూ బాధ్యతగా పనిచేయాలని నిర్ణయిస్తూ కార్యక్రమం ముగిసింది,ఈ కార్యక్రమంలో సిడిపిఓ రేవతి మరియు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దందా?

### రహస్య ప్రాంతంలో ఇసుక డంపులు
### అందినకాడికి దోచుకుంటున్న ఇసుకాసురులు

రాజోలి,జూన్ 30(విజన్ ఆంధ్ర)ఇందిరమ్మ ఇళ్ల పేరుతో రాజోలి మండల కేంద్రం తో పాటు,మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామంలో తుంగభద్ర నది నుండి ఇసుకను తరలించి రహస్య ప్రాంతాల్లో అక్రమంగా ఇసుకను పెద్ద పెద్ద రాశులుగా నిల్వ చేస్తున్నా అడిగేవారు కరువయ్యారు.ఆన్లైన్ బుకింగ్‌ల పేరుతోపగలంతా ఇసుక ను తరలించి డంపింగ్ చేస్తున్న కొందరు ఇసుక అక్రమార్కులు, రాత్రి ఐతే చాలు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు దారి మళ్లుతున్నా సంబంధిత అధికారుల దృష్టికి రాక పోవడం శోచనీయం. ఫిర్యాదులు వచ్చిన సందర్భంలో తప్పా మిగిలిన సమయాల్లో అధికారులు ఇసుక అక్రమ రవాణా పై దృష్టి సారించడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో జోరుగా ఇసుక దందాచాలా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణలు జోరందుకోవడం తో ఇసుక కు డిమాండ్ పెరిగింది.మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో మాన్ దొడ్డి,పచ్చర్ల, తనగల, తాంద్రపాడు, ముండ్లదీన్నే తదితర గ్రామాలకు సుమారు పదుల సంఖ్యలో ట్రాక్టర్ లలో గుట్టుచప్పుడు కాకుండా ఇసుకను తలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు.అధిక ధరలకు విక్రయంరాత్రి పూట దొంగచాటుగా తీసుకువచ్చిన ఇసుకను అక్రమార్కులు ధరలు పెంచి విక్రయిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుకను రూ.5000 నుండి 6500 వరకు అమ్ముతున్నారు. వర్షాకాలం కావడం వల్ల స్థానిక నది లోకి నీరు రావడంతో



తుంగభద్ర నది లోని ఇసుకను తోడేస్తున్నారు.రెవెన్యూ అధికారులు,పోలీస్ అధికారులు, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామాల్లోని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇక ఇప్పటికే వర్షాకాలం మొదలైందని, వర్షాలు పడితే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడం కోసం ఇసుక దొరకదని పలువురు లబ్ది దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలుఅనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమార్కుల పై దాడులు నిర్వహించి ఇసుకను రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని ఎస్ఐ గోకారి హెచ్చరించారు.

## ట్రిపుల్ ఐటీలో 65 శాతం స్థానిక విద్యార్థులకు ప్రవేశాలు ప్రభుత్వ పాఠశాలల ఫలితాల్లో మహబూబ్‌నగర్ రికార్డు

మహబూబ్‌నగర్, అర్బన్ జూన్ 30 (విజన్ఆంధ్ర) చిల్లర రాజకీయాల కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, భవిష్యత్తు మహబూబ్‌నగర్ నిర్మాణమే తన లక్ష్యమని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మహబూబ్‌నగర్ ట్రిపుల్ ఐటీలో ఈ ఏడాది ప్రవేశాలు పొందిన విద్యార్థుల్లో 65 శాతం మంది ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వారేనని తెలిపారు. నగరానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం రూ.600 కోట్ల నిధులు సాధించడం కంటే ఈ విజయం తనకు మరింత ఆనందాన్ని ఇచ్చిందన్నారు.గత ఏడాది స్థానిక విద్యార్థులు తక్కువ సంఖ్యలో ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలు పొందిన నేపథ్యంలో, ఈసారి అధిక సంఖ్యలో స్థానిక విద్యార్థులు సీట్లు సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, క్యూ ఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ అధ్యయన సామగ్రిని ఉచితంగా అందించామని తెలిపారు. అలాగే "శతశాతం" కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించి, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించినట్లు చెప్పారు.ఈ కృషి ఫలితంగానే ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన ఫలితాలు నమోదయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నగరంలో ప్రభుత్వ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా, జిల్లాలో 94 శాతం ఫలితాలు రావడం గర్వకారణమన్నారు. ఈ విజయానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా వాలంటీర్లు అందించిన సహకారం కీలకమని కొనియాడారు."శతశాతం" కార్యక్రమంలో భాగంగా ట్రిపుల్ ఐటీ ప్రవేశాలను లక్ష్యంగా చేసుకుని 45 రోజులపాటు ప్రత్యేక శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష ద్వారా 170 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు.ఈ ఏడాది ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరిగి సుమారు 33 వేలకు చేరిందని, గత ఏడాది అది 19,720 మాత్రమేనని చెప్పారు. బాసర కంటే మహబూబ్‌నగర్ ట్రిపుల్ ఐటీ ప్రవేశాల కటాఫ్ మార్కులు అధికంగా ఉండడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.డిగ్రీ కళాశాలల్లో కూడా మంచి ఫలితాలు నమోదవుతున్నాయని, క్యాంపస్ నియామకాల ద్వారా యువత ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. గత ఏడాది ప్రారంభమైన మూడు ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రస్తుతం సుమారు 500 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని, ఈ ఏడాది కూడా అదే స్థాయిలో ప్రవేశాలు కొనసాగుతున్నాయని చెప్పారు.విద్యా రంగంలో కనిపిస్తున్న ఈ మార్పు ప్రభుత్వ సంకల్పం, అధికార యంత్రాంగం, ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఫలితమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో గ్రామీణ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేలా విద్యా సంస్కరణలు అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్.పీ. వెంకటేష్, సీజే బెనహర్, జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. మహేందర్, కార్పొరేటర్ మజ్జీద్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

### కల్వకుర్తి సీనియర్ సివిల్ న్యాయ మూర్తి ముదికొండ రాజు

వెల్దండ: జూన్ 30 (విజన్ ఆంధ్ర)కోర్టు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్గి ఉండాలని కల్వకుర్తి సీనియర్ సివిల్ న్యాయమూర్తి ముదికొండ రాజు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ రైతు వేదికలో ఉచిత న్యాయ సలహా అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి సీనియర్ సివిల్ న్యాయమూర్తి ముదికొండ.రాజు మాట్లాడుతూ..రాజీ మార్గమే రాజ మార్గమని, కోర్టు కేసుల్లో ఇరుపక్షాల రాజీ చేసుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. చట్ట ప్రకారం మధ్యవర్తితం ద్వార కేసులను పరిష్కారం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి రాజు ని మర్యాద పూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ యుగేందర్ రెడ్డి, బార్ కౌన్సిల్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేష్,సీనియర్ న్యాయవాది చిందంకృష్ణయ్య, మల్లేష్, గ్రామ కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు పాలాది




మల్లీశ్వరి రంగనాథం, గోదుల కొండయ్య, గుద్దటి కిష్టల్, మసిగుండ్ల వెంకటేశ్, ముదికొండ కవిత రమేష్,మారేపల్లి మంజుల శ్రీను, నాయకులు ఎండీ రషీద్, చిమ్ముల తిరుపతి రెడ్డి, కొయ్యల పుల్లయ్య, మట్ట భరత్ గౌడ్, మట్ట విష్ణు,రేవల్లి రాజు, జంగిలి ఆనంద్ రాజు,మట్ట మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### ఎన్నుమరేషన్ ఫారాలను పూరించడంలో సహకరించాలి
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూన్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మొదట చేపడుతున్న ఇంటింటి సర్వేను బిఎల్ఓలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.మంగళవారం గద్వాల పట్టణ పరిధిలోని 21వ వార్డు 233, 234 పోలింగ్ స్టేషన్ల పరిధిలో బూత్ లెవెల్ అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిఎల్ఓలు ప్రతిరోజూ తమ పరిధిలోని ఇంటింటికి తిరిగేందుకు ప్రణాళిక రూపొందించుకొని, నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తయ్యేలా ముందుకెళ్లాలన్నారు. ప్రతి ఫామ్ ను స్కాన్ చేశాకే ఓటర్లకు ఇవ్వాలని సూచించారు. ఎన్నుమరేషన్ ఫారాలను పూరించడంలో బూత్



లెవెల్ ఏజెంట్లు, స్థానిక యువత ఓటర్లకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు ఇండ్లను సందర్శించి ఓటర్లకు ఎన్నుమరేషన్ ఫారాలను అందజేశారు.ఈ పర్యటనలో స్థానిక కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, సూపర్వైజర్ వెంకటేశ్వర్ రెడ్డి, బిఎల్ఓ శాంతమ్మ, బిఎల్ఎలు, తదితరులున్నారు.

## జిల్లా ఆసుపత్రిలోని అన్ని విభాగాల పనితీరుపై సమీక్ష సమావేశం

### ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. రామచంద్రరావు

గద్వాల జూన్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో) జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న అన్ని విభాగాల సిబ్బందితో మంగళవారం మధ్యాహ్నం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. రామచంద్రరావు అధ్యక్షతన రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో అసాంక్రమిక వ్యాధుల నివారణ, నియంత్రణే మన ప్రధాన లక్ష్యం, ప్రతి క్లినిక్‌లో రోజువారీ ఓపి, స్క్రీనింగ్, ఫాలోఅప్ కేసుల నమోదు 100% ఖచ్చితంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ బిపి, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్ చేయాలని తెలిపారు.ఎన్సీడి పోర్టల్‌లో డేటా ఎంట్రీ రోజూ అప్‌డేట్ చేయాలి అని ఆదేశించారు.ఎన్సీడి క్లినిక్ హైపర్‌టెన్షన్, డయాబెటిస్ రోగులకు ఉచిత మందుల పంపిణీ, రెగ్యులర్ ఫాలోఅప్ తప్పనిసరి చెయ్యాలని, క్యాన్సర్ కేసులు బెడ్ రిడెన్ రోగులకు ఇంటి వద్దే సేవలు అందించేలా ప్లాన్ చేయాలి, ఆత్మహత్య ఆలోచనలు, డిప్రెషన్ కేసులను ముందుగా గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వాలి, 60 ఏళ్లు దాటిన వృద్ధులకు ప్రత్యేక ఆరోగ్య కార్డులు ఇచ్చి, త్రైమాసిక చెకప్‌లు చేయాలి, 30-65 ఏళ్ల మహిళలకు విఐఏ టెస్ట్ కవరేజ్ పెంచాలి. పాజిటివ్



కేసులను వెంటనే రెఫర్ చేయాలని తెలిపారు.సమీక్షలో ఎన్సీడి విభాగం స్టాఫ్ బిటి.రాణి, శ్యాంసుందర్, డిడిఎం. రామాంజనేయులు తో పాటు జిల్లా ఆసుపత్రిలోని అన్ని విభాగాల స్టాఫ్ నర్సులు, కౌన్సిలర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొని వారి నెలవారీ పనితీరు నివేదికలను సమర్పించారు.ప్రతి నెలా 25వ తేదీ లోపు అన్ని క్లినిక్‌ల నివేదికలు డిఎం ఎచ్ఓ కార్యాలయానికి చేరాలని,లక్ష్యాలను అందుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అని ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్చరించారు.జిల్లా ఆసుపత్రిలోని కీలక విభాగాలైన ఎన్సీడి క్లినిక్, పాలియేటివ్ కేర్ క్లినిక్, మెంటల్ హెల్త్ క్లినిక్, ఎల్డర్లీ కేర్ క్లినిక్, సర్వైకల్ స్క్రీనింగ్ యూనిట్ లలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణకు సహకరించాలి. ఆర్డీవో



పరిగి, జూన్ 30(విజన్ ఆంధ్ర ): భారత ఎన్నికల సంఘం మరియు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమం పరిగి మున్సిపల్ 11, 17వ వార్డులో 207 , 208 ల బియెల్వో , బియేల్ఎ ల ఆధ్వర్యంలో ఎన్యూమరేషన్ పత్రాలను ప్రతి ఇంటింటికి పంపిణీ చేశారు. ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ ప్రక్రియను ఆర్డీవో వాసు చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితా ఎంతో అవసరం. కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను పరిశీలించుకొని, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం ఎన్నికల అధికారులకు సహకరించాలని అన్నారు. మన ఓటు మన హక్కు, మన బాధ్యత. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎస్ఐఆర్ కార్యక్రమానికి అందరూ సహకరించాలని, ఓటరు జాబితాలో మీ వివరాలను పరిశీలించి, అవసరమైతే సవరణలు చేయించుకోవడం, కొత్తగా అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వరి, 11వ వార్డు కౌన్సిలర్ ఎజాస్,17వ వార్డు కౌన్సిలర్ బాదం అఖిల శ్రీనివాస్, వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మీర్జా, యువ నాయకులు వంశీ, నర్సింలు (జల్సా), కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీల్లో భాగంగా కాటారం పోలీస్ స్టేషన్, సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా : 30 జూన్ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా కాటారం పోలీస్ స్టేషన్, సబ్ డివిజన్ పోలీస్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా "వన మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చ పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

## ఆలయాభివృద్ధికి రూ.25 వేల విరాళం..

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**



బోడుప్పల్,జూన్ 30( విజన్ ఆంధ్ర) : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ రాయంచకాలనీలో ఉన్న శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్, నాయకులు ఆకుల మధుకర్, కిరణ్ నాయక్‌తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా నాయకులు ఆకుల మధుకర్ ఆలయ అభివృద్ధి కోసం తనవంతు సహకారంగా రూ.25,000 నగదు విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఆలయ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్, నాయకులు ఆకుల మధుకర్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కృష్ణ, వెంకటేష్, సత్తయ్య, చందు, శ్రీనివాస్, సుమన్, అశోక్‌తో పాటు కాలనీవాసులు, భక్తులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉరుకొండ పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్.



నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జూన్ 30 కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని ఉరుకొండ పేట పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణం కొరకు మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ కలిసి నూతన భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటలు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు, పోలీస్ సిబ్బందికి సౌకర్యవంతంగా ఉండేలా అన్ని వసతులతో కూడిన నూతన భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. అందుకోసం రవాణా పరంగా, ప్రజలకు అందుబాటులో ఉండేలా ఉన్న అనువైన స్థలాలను పరిశీలించామని, త్వరలోనే తుది నిర్ణయం తీసుకుని నిర్మాణ పనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డి.ఎస్.పి శ్రీనివాస్, కల్వకుర్తి సీఐ భీమ్ , ఊరుకొండ ఎస్ఐ రమాదేవి, ఎస్ బి ఎస్ ఐ పర్వతాలు, ఊరుకొండ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిలో భాగంగా నాబార్డ్ క్లస్టర్ ఏర్పాటు

**- లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 30,(విజన్ ఆంధ్ర ) : గ్రామీణ, వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమంలో భాగంగా మంచిర్యాల కేంద్రంలో నాబార్డు క్లస్టర్ ఏర్పాటు చేయడం జరిగిందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలో నాబార్డ్ జనరల్ మేనేజర్ గణపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ చేతన్, డి.ఎ.ఓ. సురేఖ, డి.బి.ఎ.హెచ్.ఓ. యాకుబ్ రెడ్డి, ఎ.డి.సి.సి. సి.ఈ.ఓ. రవి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఉపేందర్, డి.ఐ.సి.జి.ఎం. శ్రీనివాస్ లతో కలిసి నా బార్డ్ క్లస్టర్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ గతంలో ఆదిలాబాద్ నుండి క్లసర్ నడపడంతో దూరాభారం అయ్యేదని, ఇపుడు మంచిర్యాలలో ప్రారంభించడం ద్వారా నాబార్డ్ సేవలు మరింత చేరువ అవుతాయని తెలిపారు. గ్రామీణాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ అభివృద్ధికి మార్గదర్శక సంస్థగా పని చేస్తుందని, గ్రామీణ మౌలిక వసతులు, వాటర్‌షెడ్ అభివృద్ధి, మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, జీవనోపాధి కార్యక్రమాల ద్వారా లక్షలాది గ్రామీణ కుటుంబాల జీవితాల్లో మార్పు తీసుకు వస్తుందని తెలిపారు. గ్రామీణాభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అనే లక్ష్యంతో నాబార్డు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె. అధికారి సాధ్వి రెడ్డి, మత్స్యశాఖ అధికారి భవ్యశ్రీ, వాసన్ ఏకలవ్య ధన్ ఫౌండేషన్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా శ్రీ బద్ది పోచమ్మ బోనాల ఉత్సవం..

## - భక్తుల సమస్యలు తెలుసుకున్న ఈవో రమాదేవి







వేములవాడ రాజన్న సిరిసిల్ల,జూన్ 30 (విజన్ ఆంధ్ర): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం బోనాల ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. సాంప్రదాయ వస్త్రధారణలో మహిళలు తలపై బోనాలు మోసుకుని ఆలయానికి చేరుకుని బెల్లం కల్లు, సాక, ఓడి బియ్యం, పట్నాలు, చీరెసారెలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో పాటు మంగళహారతులు, కర్పూర నీరాజనాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో రమాదేవి స్వయంగా క్యూలైన్లు, బోనాల సమర్పణ ప్రాంతాలను పరిశీలించారు. తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా క్యూలైన్లలో ఉన్న భక్తులతో ఈవో నేరుగా మాట్లాడి దర్శనానికి సంబంధించిన ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పూజా సామగ్రి, సేవల టికెట్లను అధికారిక కౌంటర్లలోనే కొనుగోలు చేయాలని, ఆలయంలో ఎవరికీ నేరుగా నగదు ఇవ్వవద్దని సూచించారు. భక్తులు తమ కానుకలను హుండీలో మాత్రమే సమర్పించాలని తెలిపారు. ఎవరైనా అదనపు డబ్బులు డిమాండ్ చేసినా లేదా దళారులు ఇబ్బంది పెట్టినా వెంటనే ఆలయ అధికారులకు లేదా ఈవో కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బద్ది పోచమ్మ ఆలయ విశిష్టత వేములవాడ క్షేత్రానికి వచ్చే భక్తులు శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఉత్తర తెలంగాణలో ప్రముఖ శక్తి స్వరూపిణిగా పూజలందుకుంటున్న అమ్మవారికి కల్లు సాక, వేపాకులతో పూజలు చేస్తే ఆరోగ్య సమస్యలు తొలగి కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా మంగళవారం, ఆదివారం రోజుల్లో అమ్మవారికి విశేష పూజలు జరుగుతాయి. వేలాది మంది మహిళలు బోనాలు సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించుకుంటారు. ఆలయ అధికారులు చేపట్టిన సమర్థవంతమైన ఏర్పాట్లు, నిరంతర పర్యవేక్షణతో బోనాల ఉత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.

# విద్యార్థినుల భద్రతకు అండగా షీ టీమ్

**- సరైన నిర్ణయాల కోసం అవసరమైనప్పుడు ధైర్యంగా "నో" చెప్పడం నేర్చుకోవాలి**

**- మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 30,(విజన్ ఆంధ్ర ) : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లోని మంచిర్యాల సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో మంచిర్యాల షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి ఆధ్వర్యంలో షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ ఏ. భాస్కర్ మాట్లాడుతూ, మహిళలు, విద్యార్థినుల భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని పరిరక్షించడమే షీ టీమ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే భయపడాల్సిన అవసరం లేదని, కేసు నమోదు చేస్తే భవిష్యత్తు దెబ్బతింటుందనే అపోహలను విడిచిపెట్టాలని సూచించారు. మహిళలు, విద్యార్థినులు తమకు ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా షీ టీమ్ దృష్టికి తీసుకురావాలని కోరారు. షీ టీమ్‌కు ఫిర్యాదు అందిన వెంటనే సభ్యులు బాధితురాలిని గోప్యంగా సంప్రదించి సమస్యను తెలుసుకుని, అవసరమైన విచారణ నిర్వహించి, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. సామాజిక మాధ్యమాలు,ఫోన్ కాల్స్,సందేశాలు లేదా ప్రత్యక్షంగా ఎలాంటి వేధింపులు ఎదురైనా వాటిని సహించకుండా వెంటనే షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు. "పోనీలే" అనే భావనతో వేధింపులను భరిస్తే అవి మరింత పెరిగే అవకాశం ఉంటుందని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ మౌనంగా ఉండవద్దని విద్యార్థినులకు సూచించారు. విద్యాసంస్థలు,వసతి గృహాలు,నివాస ప్రాంతాలు,ఉద్యోగ ప్రదేశాలు లేదా ప్రయాణ సమయంలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనా షీ టీమ్ సహాయం తీసుకోవాలని, మహిళల భద్రత కోసం షీ టీమ్ 24 గంటలూ పనిచేసే ప్రత్యేక పోలీసు విభాగమని తెలిపారు. ప్రతి విద్యార్థిని తన సమస్యను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా షీ టీమ్‌తో వెంటనే పంచుకోవాలని, సమస్యలను దాచిపెట్టకుండా ధైర్యంగా ముందుకు వస్తే పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని పేర్కొన్నారు. విద్యార్థులు జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలంటే అవసరమైనప్పుడు ధైర్యంగా "నో" చెప్పడం నేర్చుకోవాలని డీసీపీ సూచించారు. ప్రతి విషయానికీ "ఎస్" చెప్పడం కంటే, తమకు ఇష్టం లేని, భవిష్యత్తుకు హాని కలిగించే విషయాలను ధైర్యంగా తిరస్కరించే వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే "నో" చెప్పే ధైర్యాన్ని పెంపొందించాలని, జీవితంలో అనేక సమస్యలకు మూల కారణం ఇష్టం లేకపోయినా తిరస్కరించలేకపోవడమేనని వివరించారు. ఇతరులను చూసి చదువులు లేదా వృత్తులను ఎంచుకోవడం కంటే, తమ ఆసక్తులు, ప్రతిభ,సామర్థ్యాలను గుర్తించి వాటికి అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ ఉంటుందని,ఆ ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో చదువు,ఉద్యోగం, వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులు,ప్రలోభాల మధ్య సరైన నిర్ణయాలు తీసుకునేందుకు విశ్లేషణాత్మక ఆలోచనతో పాటు అవసరమైనప్పుడు "నో" చెప్పగల ధైర్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమస్యలను చూసి భయపడకుండా, ముందుగా వాటిని సరిగా అర్థం చేసుకుని,వాటి మూల కారణాన్ని గుర్తిస్తే పరిష్కారం సులభంగా దొరుకుతుందని తెలిపారు. గణిత సమస్యను పరిష్కరించినట్లే జీవితంలోని ప్రతి సమస్యను ప్రశాంతంగా విశ్లేషించి, సరైన ప్రణాళికతో ముందుకు సాగితే ఏ సవాలునైనా అధిగమించవచ్చని డీసీపీ ఏ.భాస్కర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ. ఉషారాణి,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనూష, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రెండున్నర ఏళ్లలో రైతు సంక్షేమానికి రూ.1.80 లక్షల కోట్లు

**- 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా విడుదల..**

**- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం: సీఎం రేవంత్ రెడ్డి..**

**- కొత్తపల్లి రైతు వేదిక నుంచి సదస్సు ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) జూన్ 30..రాష్ట్రంలో రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో మంగళవారం రాత్రి నిర్వహించిన రాష్ట్రస్థాయి రైతు భరోసా సదస్సులో రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతుల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు.

కరీంనగర్‌లో ప్రత్యక్ష ప్రసార వీక్షణ

రాష్ట్రస్థాయి రైతు భరోసా సదస్సును కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని కొత్తపల్లి రైతు వేదికలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల కవిత, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగించారు. రెండున్నర ఏళ్లలో రైతుల సంక్షేమం కోసం రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేశామని, రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు రూ.27 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది రోజుల వ్యవధిలో మరో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. "మా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం.. మహిళల ప్రభుత్వం.. నిరుద్యోగుల ప్రభుత్వం.. రైతుల ప్రభుత్వం.. అందరి ప్రభుత్వం. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం. అబద్ధాలు చెప్పం.. చెప్పిన మాట తప్పం.. మాట ఇస్తే వెనక్కి తగ్గం. ప్రజల ఆశీర్వాదంతో మరింత బాధ్యతగా పనిచేస్తాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.7 వేల కోట్ల రైతు భరోసా నిధులను కూడా తమ ప్రభుత్వమే రైతులకు అందించిందని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 2 కోట్ల 88 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. గత ప్రభుత్వం నెలకు సుమారు రూ.2,500 కోట్లు రైతులపై ఖర్చు చేస్తే, తమ ప్రభుత్వం నెలకు దాదాపు రూ.6 వేల కోట్లు రైతు సంక్షేమానికి వెచ్చిస్తోందని వెల్లడించారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలు, అధిక లాభాలు ఇచ్చే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల సాగు చేస్తే రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన 'జానపద గేయాలు, రౌంజా కళా వాయిద్యం ', "సి.నా.రె. సాహిత్య సంగీత రూపక" ప్రదర్శనలు




హైదరాబాద్ జూన్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా నిర్వహించిన జానపద గేయాలు, రౌంజా కళా వాయిద్యం కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. రవీంద్రభారతి లోని "పాల్కురికి సోమన్న మూల" వేదిక ప్రాంగణంలో 89వ రోజు "జానపద గేయాలు, రౌంజా కళా వాయిద్యం" ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. జానపద గేయాలుతో పద్మ బృందం, నగర్ కర్నూల్ జిల్లా బృందం కళాకారులు పాడిన జానపద పల్లె పాటలు తెలంగాణ మట్టి వాసనలను, పల్లె జీవనాన్ని ప్రతిబింబించేలా పట్టణ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వీరత్వానికి, భక్తికి ప్రతీకగా నిలిచే వాయిద్య శైలిలో కళాకారులు రౌంజా అర్జున్, మెదక్ జిల్లా బృందం తమ రౌంజా వాయిద్య గంభీర ధ్వనులతో సదస్యులను ముగ్ధులను చేశారు. ప్రధాన కార్యక్రమానికి ముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జానపద, సామాజిక చైతన్య గీతాలు సభను ఉత్సాహభరితమైన వాతావరణాన్ని కల్పించారు. వారి ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణను పొందాయి. తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా 90వ రోజు నిర్వహించిన సి.నా.రె. సాహిత్య సంగీత రూపక కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా అలరించింది. చిమ్మపూడి ఫౌండేషన్ సమర్పణలో సినారె రాసిన అమర కావ్యాలు 'విశ్వంభర', 'కర్పూర వసంతరాయలు' నుండి నేటి చలనచిత్ర గీతాల వరకు ఆయన అక్షర ప్రయాణాన్ని, పదాల పొందికను ప్రముఖ విమర్శకులు ఈ సందర్భంగా విశ్లేషించారు. సాహిత్య సంగీత రూపక ప్రదర్శన ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సినారె రాసిన లలిత గీతాలు, దేశభక్తి గేయాలు, క్లాసికల్ సినిమా పాటలను గాయనీ గాయకులు అద్భుతంగా ఆలపించగా, దానికి అనుగుణంగా కళాకారులు చేసిన నృత్య, అభినయ రూపకం ప్రేక్షకులను అక్కర్షించింది. 'విశ్వంభర' దృశ్యరూపం సినారె శైలిని ప్రతిబింబిస్తూ సాగిన పద్య పఠనం, నాటకీయ సంభాషణలు సభా కార్యక్రమాన్ని రసమయం చేశాయి. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జానపద, సామాజిక చైతన్య గీతాలను ఆలపించి ప్రాంగణాన్ని ఉత్సాహ పరిచారు.

## సిఎంఆర్ చెక్కును పంపిణీ చేసిన దోమకొండ మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ మండల అధ్యక్షులు



కామారెడ్డి బ్యూరో జూన్30(విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబర్పేట గ్రామానికి చెందిన రంగోల్ల స్వామి గౌడ్ ఇటీవల యాక్సిడెంట్ ప్రమాదంలో గాయపడిన విషయము తెలుసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 36000/- మంజూరు చేయించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ ఆదేశాల మేరకు ఈరోజు సిఎంఆర్ చెక్కును పంపిణీ చేసిన దోమకొండ మాజీ జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, కాంగ్రెస్ దోమకొండ మండల అధ్యక్షులు ఆశ బోయిన శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు అనంతరెడ్డి. సీఎంఆర్ చెక్కు లబ్ధిదారు కు అందజేయడం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీకి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఈశ్వర్ గౌడ్, ముత్యం గౌడ్, శ్రీనివాస్ రెడ్డి చంద్రారెడ్డి, మైస గౌడ్, లింగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ రైతులు అంతర పంటలపై దృష్టి పెట్టాలి

**- ఉద్యాన,పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్**



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి జూన్-30(విజన్ ఆంధ్ర) : పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ రైతులు వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ సూచించారు. ఆయిల్‌పామ్ తోటల్లో తొలి మూడు సంవత్సరాలు కూరగాయలు, పూలు, పసుపు, అరటి, బొప్పాయి, అల్లం వంటి అంతర పంటలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం, నేల సారం, తేమ సంరక్షణతో పాటు ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఎంఐడిహెచ్, ఎన్‌ఎంఈఓ-ఆయిల్ పామ్, ఆర్‌కేవీవైపిడిఎంసి పథకాల కింద మొక్కలు, సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్ వంటి ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని, వివరాలకు సమీప ఉద్యాన శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ పై
# దుష్ప్రచారాలు నమ్మవద్దు

**- ఫేక్ ప్రచారాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు**

**- అంజనీ పుత్ర రియాల్ ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 30,(విజన్ ఆంధ్ర ) : ఆంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ పై సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ ప్రచారాలను ఎవరు నమ్మవద్దని ఫేక్ ప్రచారాలు చేస్తున్న సోషల్ మీడియా పై పరువు నష్టం దావా వేస్తామని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా తో పాటు భూపాలపల్లి జిల్లా, మహారాష్ట్ర వరకు మా సంస్థ విస్తరించిందని మాపై పెట్టుకున్న కస్టమర్ల నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయమని అన్నారు. అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎదుగుదలను చూసి కొందరు ఓర్వలేకనే ఇలాంటి దుష్ప్రసరాలను చేస్తున్నారని అన్నారు. దుష్ప్రచారాలపై త్వరలోనే పోలీసులకు, మానవ హక్కులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలంలో తమ వెంచర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, కస్టమర్లు, ఎజెంట్లు మాకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. ఇలాంటి దుష్ప్రచారాలు చేసే వారిని వదిలిపెట్టేది లేదని, మీడియా కూడా వారికి దీటుగా సమాధానం చెప్పాలని సూచించారు.గత పదేళ్లుగా కస్టమర్ల అండదండలతో మరింత ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఎక్కడ కుడా కస్టమర్లు ఫిర్యాదు చేయడం లేదని, మా సంస్థలో అనేకమంది ఉపాధి అవకాశాలు పొందుతున్నారని అన్నారు.ఇప్పుడు, ఎప్పుడు కస్టమర్ల ఆశీస్సులు మా సంస్థ పై ఉంటాయని, కస్టమర్ల నమ్మకమే మాకు బలం అని, ఆ నమ్మకానికి ఎలాంటి డోకా లేదని అన్నారు. సోషల్ మీడియా లో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని స్కూల్ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి30 జూన్ : మధ్యాహ్నం భోజనం కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, వండిన ప్రతి వంటకం రుచికరంగా విద్యార్థులకు కడుపునిండా వడ్డించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. చిన్నకోడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనప్రక్రియనుక్షేత్రస్థాయిలోపరిశీలించారు. అన్నం, సాంబారు, వంకాయ ఆలుగడ్డ టమాట అన్ని కలిపిన కూర లను తనిఖీ చేస్తూ విద్యార్థులు హాజరు ప్రకారం కూరగాయలు కొలతప్రకారంతీసుకున్నారావిద్యార్థులకు సరిపోతుందా అరా తీశారు. చేసిన ప్రతి వంటకం విద్యార్థులకు సరిపోయేంత వండి వడ్డించాలని లేనియెడల సహించేదిలేదనిహెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులతోఆప్యాయంగా పలకరిస్తూ భోజనం ఎలా ఉంది, రోజు ఎలా పెడుతున్నారు, మెనూ పాటిస్తున్నారా, అందరికి సరిపోతుందా అని అడగ్గాబాగుంటుందని అందరికీ సరిపోతుందని విద్యార్థులు కలెక్టర్కు తెలిపారు. ఆహార పదార్థాలను బాగా నమిలి తినాలని అన్నం పరబ్రహ్మ స్వరూపమని వృధా చేయకుండా శుభ్రంగా తినాలని సూచించారు. శారీరకంగా దృఢంగా ఉంటేనే మానసికంగా దృఢంగా ఉంటారని అన్ని కూరగాయలు ఇష్టంగా తినాలని తెలిపారు. కూరల నాణ్యత మరియు రుచి మెరుగుపరచాలని కూరలో ఇష్టానుసారంగా ఉప్పు-కారం తో ఎలా ఉన్నా పిల్లలు ఏం అడగకుండా తింటారని నిర్లక్ష్యం వైఖరి సహించేది లేదని, ప్రతిదీ సమపాళ్లల్లో వేసి విద్యార్థులకు పెట్టాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులనుఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సలీం తదితరులు ఉన్నారు.

## రాచర్ల బొప్పాపూర్ పీఎం శ్రీ పాఠశాలలో
# నూతన తరగతి గదుల ప్రారంభం

**- విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- స్కూల్ అభివృద్ధికి రూ.1 లక్ష విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



ఎల్లారెడ్డిపేట రాజన్న సిరిసిల్ల,జూన్ 30 (విజన్ ఆంధ్ర): విద్యా రంగాన్ని బలోపేతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన నూతన తరగతి గదులను మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే, పాఠశాల పూర్వ విద్యార్థి మేడిపల్లి సత్యంతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. అలాగే ఉద్యోగ విరమణ పొందుతున్న జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఓ ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. బోధన నాణ్యత, వసతులపై తల్లిదండ్రులకు ఉన్న నమ్మకంతో ప్రస్తుతం 400 మందికి పైగా విద్యార్థులు ఇక్కడ విద్యాభ్యాసం చేస్తున్నారని పేర్కొన్నారు. పదో తరగతిలో ఈ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే విజయాన్ని సాధించగలరని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, నీటి సంరక్షణ వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి సేవ చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, తాను ఈ పాఠశాల పూర్వ విద్యార్థినని గుర్తుచేసుకుంటూ, ఒకప్పుడు ఈ పాఠశాలలో ప్రవేశం పొందడం ఎంతో గౌరవంగా భావించేవారని అన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే తనను ఈ స్థాయికి తీసుకువచ్చిందని పేరొ3్కన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ వంటి కార్యక్రమాలు ఇందుకు నిదర్శనమని తెలిపారు. రాచర్ల బొప్పాపూర్ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ.1 లక్ష విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే, పూర్వ విద్యార్థిగా ఈ పాఠశాల అభివృద్ధి అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సబేరా బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ గీతాంజలి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లోకి వర్షాకాలం రైతు భరోసా నిధులను విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- మంతటి రైతు వేదికలో రైతులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**



నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జూన్ 30 జిల్లా లో 3.43 లక్షల మంది రైతులకు రూ.423 కోట్ల రైతు భరోసా తొమ్మిది రోజుల పాటు దశలవారీగా ఖాతాల్లో జమ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడంతో పాటు రైతులకు సాగు పెట్టుబడి భారం తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద వర్షాకాలం సాగుకు సంబంధించిన నిధుల విడుదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక నుంచి బటన్ నొక్కి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా మంతటి రైతు వేదికలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. కార్యక్రమం అనంతరం రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..., రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు రెండు ఎకరాల వరకు భూమి కలిగిన 41.37 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులుజమఅవుతున్నాయని తెలిపారు. మొత్తం 73.32 లక్షల మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారని, మిగిలిన రైతులకు కూడా దశలవారీగా నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో రైతు భరోసా పథకం కింద మొత్తం 3 లక్షల 43 వేల 604 మంది రైతులకు సుమారు రూ.423 కోట్ల నిధులు విడుదల కానున్నాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. నేటి నుంచి ప్రారంభమై రానున్న తొమ్మిది రోజుల పాటు రైతుల అర్హత, భూ విస్తీర్ణం ఆధారంగా దశలవారీగా నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని జిల్లా కలెక్టర్ చెప్పారు.రైతులు తమ బ్యాంకు ఖాతాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, నిధుల జమకు సంబంధించిన సందేహాలు లేదా సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే సమీప వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.వర్షాకాలం సాగు పనులు ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో రైతు భరోసా నిధులు సకాలంలో అందడం వల్ల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొనుగోలుకు ఆర్థికంగా భరోసా నిధులు రైతులకు మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.మంతటి రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ ,వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు..
# రైతులు ఆందోళన చెందవద్దు

**ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఇప్పటికే 50 వేలకుపైగా యూరియా సంచుల పంపిణీ.. అవసరానికి మించి కొనుగోలు చేయొద్దని సూచన - కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల, జూన్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో): రాజన్న సిరిసిల్ల జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో పాటు వ్యవసాయ, సహకార, మార్క్‌ఫెడ్ తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో ఫెర్టిలైజర్ యాప్‌ను రైతులు విస్తృతంగా వినియోగిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 19,513 మంది రైతులు యాప్ ద్వారా 60,254 యూరియా సంచులను బుక్ చేసుకోగా, అందులో 50,283 సంచులను ఇప్పటికే సమీప ఎరువుల దుకాణాల నుంచి తీసుకెళ్లారని వెల్లడించారు. మరో 9,830 సంచులు రైతులు తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 12,292 యూరియా సంచులు నిల్వలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 20 రైతు వేదికలు, అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ప్యాక్స్), ప్రైవేట్ ఎరువుల డీలర్ల వద్ద తగిన నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రతి కేంద్రంలో సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఫెర్టిలైజర్ యాప్‌ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, నిల్వలు కనిపించకపోతే యాప్‌ను రిఫ్రెష్ చేయాలని రైతులకు సూచించారు. యూరియా సరఫరాకు సంబంధించిన సమస్యలు ఎదురైతే వెంటనే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని, పంటల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో తగిన ఎరువుల నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ సీజన్‌కు అవసరమైన ఎరువుల నిల్వలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించిన కలెక్టర్, ఎరువులు అక్రమంగా తరలిపోకుండా పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మార్క్‌ఫెడ్ అధికారి హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామానికి చెందిన భీమ్ శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విజన్ ఆంధ్ర దుబ్బాక రిపోర్టర్ : మంగళవారం గజ్వేల్ లో నిర్వహించిన డిబిఎఫ్ 11వ జిల్లా మహాసభలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భీమ్ శేఖర్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు.నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం భీమ్ శేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న డిబిఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డిబిఎఫ్ ఆశయాలకు అనుగుణంగా దళిత, బహుజన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ నాయకులు, కార్యకర్తలు భీమ్ శేఖర్‌కు అభినందనలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో జిల్లా స్థాయిలో సంస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,



భూపాలపల్లి జిల్లా :30 జూన్ ( విజన్ ఆంధ్ర ) పోలీస్ కార్యాలయం. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. భావి తరాలకు స్వచ్ఛమైన, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమాలను విజయ వంతం చేసేందుకు ప్రజలందరూ తమ వంతు బాధ్యత గా విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు,ఆర్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర ఓటర్ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి30 జూన్ : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలచిన్నకోదూరు మండల కేంద్రంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలోపరిశీలించాను. రిజిస్టర్ తనికి చేశారు. బిఎల్ఓ ఇంటింటి సర్వే వెరిఫై వివరాలు మరియు పామ్ ల పంపిణీ వివరాలను ఆరా తీశారు. ఈ ఎస్ఐఆర్కార్యక్రమానికి వివిధ పొలిటికల్ పార్టీ ఏజెంట్స్ వస్తున్నారా అని అడగ్గా, ఉదయం సమయంలో వస్తున్నారని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా ఎక్కడ కూడా ఎలాంటి సమస్య ఎదురైన సూపర్ వైజర్ మరియు తహసిల్దార్ దృష్టికి తీసుకువచ్చిపరిష్కరించుకోవాలని ఆదేశించారు.

## చిన్నకోడూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 30 జూన్ : చిన్నకోడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఓ పి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. మెడికల్ ఆఫీసర్ మరియు సిహెచ్ఓ - సూపర్ వైజర్ లు ఫీల్డ్ లో ఉన్నట్లు సిబ్బంది తెలపగా వారికి వీడియో కాల్ లో నిజంగానే ఫీల్డ్ ఉన్నారా అని నిజనిర్ధారణలో గ్రామాల్లో ఇంటింటికి పోలియో చుక్కల వేసే కార్యక్రమం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కి తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళితే తప్పనిసరిగా పి హెచ్ సి కి వచ్చి అటెండెన్స్ రిజిస్టర్లో సంతకం పెట్టాకే ఫీల్డ్ కి వెళ్లాలని, ఫీల్డ్ వివరాలు సైతం అటెండెన్స్ రిజిస్టర్ లో మెన్షన్ చేయాలని మెడికల్ ఆఫీసర్ నుహెచ్చరించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని మెడికల్ పరికరాలు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## మేడిపల్లి శ్రీ సాయి నగర్ కాలనీ నూతన అసోసియేషన్ సభ్యులకు ఘన సన్మానం



బోడుప్పల్,జూన్ 30(విజన్ ఆంధ్ర) : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ నూతన అసోసియేషన్ సభ్యులను మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో కాలనీవాసులు ఏకగ్రీవంగా అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రభాకర్ చారి, ప్రధాన కార్యదర్శిగా నాగిరెడ్డి, కోశాధికారిగా నిరంజన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇబ్రహీం, ఉపాధ్యక్షులుగా సరస్వతి, భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా చిరంజీవి, భానుప్రకాష్, ప్రదీప్, మహిళా అధ్యక్షురాలిగా లక్ష్మి, సలహాదారులుగా కళావతి, రాజేశ్వరి, లలిత, భారతి, గౌరవ అధ్యక్షులుగా సుదర్శన్ రెడ్డి, సునీల్, హరిందర్ యాదవ్, యాదగిరి ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతుల కల్పనలో నూతన కమిటీ సమిష్టిగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. కాలనీవాసుల సహకారంతో సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవలతో గుర్తింపు.. సన్మానంతో గౌరవం డీవై జీఎం మధుకర్‌కు ఎస్&పీసీ ఘన సత్కారం



కొత్తగూడెం బ్యూరో, జూలై 01(విజన్ ఆంధ్ర) : సింగరేణి ఓసీ విభాగంలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పదవీ విరమణ పొందిన మధుకర్ , ఆయన సంస్థకు అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఎస్&పీసీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమం ఎస్&పీసీ సెక్యూరిటీ కార్యాలయంలో ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ మాట్లాడుతూ, “మధుకర్ క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం. ఆయన అందించిన సేవలు సింగరేణి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఉద్యోగానికి పదవీ విరమణ ఉండొచ్చు కానీ విలువలకు, సేవాభావానికి విరమణ ఉండదు” అని కొనియాడారు. అలాగే ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడిన మధుకర్ , “సింగరేణి నాకు ఉద్యోగమే కాదుడ గౌరవం, గుర్తింపు, జీవితాన్ని ఇచ్చిన సంస్థ. అందుకే ప్రతి ఉద్యోగి సంస్థ ఆస్తిని తన సొంత ఆస్తిగా భావించి కాపాడుకోవాలి. గదిలో ఫ్యాన్ లేదా లైట్ ఆన్ చేసి బయటకు వెళ్లేటప్పుడు స్విచ్ ఆఫ్ చేయడం వంటి చిన్న చర్యలే సంస్థ పట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. కరెంట్, నీరు వంటి వనరులను పొదుపుగా వినియోగించడం ద్వారా సంస్థ అభివృద్ధికి తోడ్పడవచ్చు. ‘ఇది మన సంస్థ’ అనే భావనతో ప్రతి ఒక్కరూ పనిచేస్తే సింగరేణి మరింత అభివృద్ధి చెందుతుంది” అని హృదయానికి హత్తుకునే సందేశాన్ని అందించారు. అనంతరం మధుకర్ నీ శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్ కామరాజు, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ మోహన్ రెడ్డి, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ జె. రాంబాబు, షిఫ్ట్ జమేదార్ చంద్రశేఖర్, హనోక్ రాజు, జనార్ధన్, సుధాకర్, మల్లికార్జున్, సురేష్, అశోక్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్ ఈశ్వర్, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, వి.కె.–7 ఓసీ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అందుల ఆశ్రమ పాఠశాల ఇందు ఉచిత విద్య కొరకు దరఖాస్తులు కోరుచున్నారు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి: జూన్ 30 : ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల, కరీంనగర్ లో ప్రవేశప్రకటన 20262027 విద్యా సంవత్సరానికి గాను కరీంనగర్‌లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, మరియు 10వ తరగతి వరకు తెలుగు మీడియం ప్రవేశము కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి. అర్హులైన దరఖాస్తుదారులు 06 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉత్తర తెలంగాణ రాష్ట్రంలో నివసించు అంద బాల,బాలికలు మాత్రమే ప్రవేశానికి అర్హులు. సంబంధిత మండల మరియు జిల్లా స్థాయిలో నిర్వహించబడును. అంధ బాల బాలికలు ఈ ప్రవేశ పరీక్షలకు అర్హులు. ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్,నిజామాబాద్, హైదరాబాద్ మరియు వరంగల్ జిల్లాలకు చెందిన అంద బాలబాలికలకు ప్రవేశంలో ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ పాఠశాలలో ఉచిత విద్య, పాఠ్యపుస్తకములు, నోటు పుస్తకములు, యూనిఫామ్, పాదరక్షలు మరియు వసతి గృహ సౌకర్యం కల్పించబడును.

దరఖాస్తు చేసుకునే వారికి అవసరమైన ధృవపత్రాలు: సదరం మరియు స్టడీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, టి సి మరియు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో కూడిన దరఖాస్తులను ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల, మల్కాపూర్ రోడ్, శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా, విజయపురి కాలనీ, కరీంనగర్ వారికి సమర్పించవలెను. వివరాలకుసంప్రదించవలసిన ఫోన్ నంబర్లను సంప్రదించండి. 9701190127, 9440338424

N. Bhasker, Principal 9701190124
V. Ramesh, Vice Principal 9440338424
K. Nagaraju, Clerk 9700457939

# 26 కోట్ల రోడ్ల పనులు చివరి దశలో...

**- నెల రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి**

**- బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్**



బోడుప్పల్,జూన్ 30(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ నుంచి చెంగిచెర్ల, బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుంచి చిల్కానగర్ వరకు చేపట్టిన ప్రధాన రహదారుల అభివృద్ధి పనులు మరో నెల రోజుల్లో పూర్తవుతాయని అధికారులు హామీ ఇచ్చినట్లు బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు. రూ.26 కోట్ల వ్యయంతో హెచ్ఎండీఏ చేపట్టిన ఈ రహదారి అభివృద్ధి పనులకు ప్రధాన అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పిడి ప్రక్రియ పూర్తికావడంతో పనులు వేగం పుంజుకున్నాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ, హెచ్ఎండీఏ ఈఈ శ్రీనివాస్, హెచ్ఎండీఏ ఎలక్ట్రికల్ వింగ్ ఈఈ నవీన్ రావు, టీఎస్ఎస్‌పీడీసీఎల్ డీఈ బాగయ్య, ఏఈ కిరణ్మయి, కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి రహదారి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులో పనులను పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ రెండు ప్రధాన రహదారులు పూర్తయితే బోడుప్పల్, చెంగిచెర్ల, చిల్కానగర్ ప్రాంతాల మధ్య రాకపోకలు సులభతరమవడంతో పాటు ట్రాఫిక్ సమస్యలకు కూడా గణనీయమైన ఉపశమనం లభించే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పోరేటర్లు కొత్త చందర్ గౌడ్,భూక్య సుమన్ నాయక్,హరినాథ్ రెడ్డి,గణేష్ నాయక్,సిలివెరు విజయ్ తదితరులు పాల్గోన్నారు.


# విద్యా శాఖలో శ్రీధర్ స్వామి సేవలు మరువలేము

**- జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి**



కొత్తగూడెం బ్యూరో, జూలై 01(విజన్ ఆంధ్ర) : జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పర్యవేక్షకులుగా విధులు నిర్వహిస్తూ మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన వరయోగుల శ్రీధర్ స్వామి అందించిన సేవలు మరువలేమని జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి అన్నారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, విద్యాశాఖలో సుదీర్ఘకాలం వివిధ హోదాల్లో సేవలందించి పర్యవేక్షణ అధికారిగా పదవీ విరమణ పొందడం అరుదైన గౌరవమని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో అందించిన సేవలను సహచరులు, సమాజం గుర్తుంచుకున్నప్పుడే వాటికి నిజమైన విలువ ఉంటుందని అన్నారు. ప్రతి ఉద్యోగి కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ బాధ్యతలను సమన్వయంతో నిర్వహించినప్పుడే జీవితం సార్థకమవుతుందని, ఉన్నత విలువలతో సమాజంలో గుర్తింపు పొందవచ్చని సూచించారు. శ్రీధర్ స్వామి సమయపాలన పాటిస్తూ కార్యాలయాన్ని దేవాలయంగా భావించి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడంతో పాటు సహోద్యోగులతో ఆప్యాయంగా మెలుగుతూ వృత్తి ధర్మాన్ని సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. జిల్లా విద్యాశాఖను రాష్ట్రంలో ముందంజలో నిలిపేందుకు ప్రతి ఉద్యోగి తన సేవలను మరింత విస్తరించాలని, ఉపాధ్యాయులుఉద్యోగుల సమిష్టి కృషితో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవోఎస్ విద్యాశాఖ బాధ్యులు ఎర్రమళ్ళ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఎస్. మాధవ, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఏ. జగన్, కోఆర్డినేటర్లు ఎన్. సతీష్ కుమార్, ఎస్.కే. సైదులు, నాగరాజు, శేఖర్, మాధవరావు, సంపత్ కుమార్, కార్యాలయ సిబ్బంది సురేష్ కుమార్, కిరణ్ కుమార్, రామారావు, అబిద్ పాషా, సంధ్యారాణి, జె.వి.వి. ప్రసాద్, స్వప్న, సురేష్, సునీల్, దుర్గాప్రసాద్, నవీన్, వెంకటేశ్వరి, మోహన్, ప్రమీల, రాజేష్, ప్రభాకర్, ప్రశాంత్, వెంకటప్పయ్య, యూసుఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



సంగారెడ్డి బ్యూరో, జూన్ :30(విజన్ ఆంధ్ర ) : సంగారెడ్డి జిల్లాలో అనుమతి లేని జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి ఆర్. గోవింద్ రామ్ కు తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ మాట్లాడుతూ జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వడం వల్ల పరీక్షల సమయంలో హాల్ టికెట్స్ అందక విలువైన సంవత్సరం వృధా అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ జిల్లా అధ్యక్షుడు చింతల సాయి కుమార్, యస్. సి,యస్ టి. విజిలెన్స్,మానిటరీ కమిటీ మెంబెర్ కాషాపగా ఇమ్మయ్య, ఎర్రరం దేవదాస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పాఠశాలకు 100 శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 30, విజన్ ఆంధ్ర : విద్యార్థులు పాఠశాలలకు 100 శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల పెట్రోల్ బంక్ ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సరుకుల నిల్వ గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు 100 శాతంతో పాఠశాలలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకొని, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు అవసరమైన పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని, విద్యార్థులకు ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో పట్టు సాధించేలా తర్ఫీదు అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని తెలిపారు. బడి బయట తిరుగుతున్న విద్యార్థిని పాఠశాలకు ఎందుకు వెళ్లలేదని వివరాలు అడిగి ప్రతి రోజు పాఠశాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించి వంటశాల, సరుకుల నిల్వ గదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన ఆహారాన్ని అందించాలని, కాలం చెల్లిన సరుకులను వంట తయారీలో వినియోగించకూడదని తెలిపారు.. వర్షాకాలం దృష్ట్యా, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, గురుకుల పాఠశాలకు ఇంకా రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ జయప్రద, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ రివిజన్ కార్యక్రమానికి ఇచ్చిన పారాలు పూర్తి చేసిసిబ్బంది అందజేయాలని కలెక్టర్ సూచన




సిద్దిపేట జిల్లా ప్రతినిధి 30 జూన్ విజన్ ఆంధ్ర : జిల్లా మొత్తంలోప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్2026) కార్యక్రమం. బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి తిరిగి అందించే ఎన్యుమరేషన్ ఫారములను పూరించి తిరిగి బిఎల్ఓ లకు అందించాలి భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇన్టెంట్ రీసన్) ఎస్ ఐ ఆర్2026) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి & జిల్లా కలెక్టర్ కె హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ ఐ ఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం 25 జూన్ 2026 నుండి 24 జూలై 2026 వరకు బూత్ లెవల్ అధికారులు బి ఎల్ ఓ లు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యుమరేషన్ ఫారాలను అందచేస్తున్నారని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలను పొందిన ప్రతి నమోదీత ఓటరు తమ వివరాలను ధ్రువీకరించి ప్రస్తుత ఫోటో ఒకటి దానిపై అతికించి ఎన్యుమరేషన్ పారాన్నీ సంబంధిత బి ఎల్ ఓ కు సమర్పించాలని కోరారు. ఆన్లైన్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించే అవకాశం కల్పించబడినట్లు తెలిపారు. ఓటర్లసౌకర్యార్థం జిల్లా స్థాయి మరియు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసినట్లు, అక్కడ 2002సంవత్సరపు లోపు ఓటర్ జాబితాలు మరియు ఇతర అవసరమైన సమాచారం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్నివినియోగించుకోవాలని సూచించారు. సేకరించిన ఎన్యుమరేషన్ ఫారముల వివరాల ఆధారంగా 31 జులై 20 26 రోజున ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. గణనఫారములు(ఎన్యూమరేషన్ ఫారములు) ఇచ్చిన వారి వివరాలు మాత్రమే ముసాయిదా ఓటర్ జాబితాలోచేర్చబడతాయి. కావున అందరూ ఓటర్లు తప్పనిసరిగా గణ ఫారములు (ఎన్యువరేషన్ ఫారములు) పూర్తి చేసిన తదుపరి మీ మీ బూతు లెవల్ అధికారులకు అందజేయగలరని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు తెలిపారు.

# కార్మికుల న్యాయమైన వేతన హక్కులను కాలరాయొద్దు

**- 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి**

**- వేతన ఒప్పందంలో జాప్యం ఇక చెల్లదు**

**- నేటి సంయుక్త ధర్నాతో కేంద్రానికి గట్టి హెచ్చరిక**



కొత్తగూడెం బ్యూరో, జూలై 01(విజన్ ఆంధ్ర) : 11వ వేతన ఒప్పందం ఈ నెలతో ముగియనున్న నేపథ్యంలో, జూలై 1, 2026 నుంచి అమలులోకి రావాల్సిన నూతన వేతన ఒప్పంద ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. 40 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్‌తో 12వ వేతన కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరింది. శేషగిరిభవన్‌లో జరిగిన కార్మిక సంఘాల జేఏసీ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 12వ వేతన ఒప్పంద చర్చలను మరింత ఆలస్యం చేయకుండా ప్రారంభించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు రేపు దేశవ్యాప్తంగా చేపట్టనున్న ఆందోళనల్లో భాగంగా కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు భారీ సంయుక్త ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అదే రోజు అన్ని గనులు, విభాగాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసే ప్రతి ప్రయత్నాన్ని ఐక్య ఉద్యమాలతో తిప్పికొడతామని హెచ్చరించారు. కోట్లాది రూపాయల లాభాలను ఆర్జిస్తున్న బొగ్గు పరిశ్రమలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు న్యాయమైన వేతన ఒప్పందాన్ని అమలు చేయకుండా కాలయాపన చేయడం తీవ్ర అన్యాయమని మండిపడ్డారు. నాలుగు లేబర్ కోడ్‌లను పూర్తిగా రద్దు చేసి, 12వ వేతన ఒప్పంద ప్రక్రియ ప్రారంభించే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. కార్మికుల ఐక్యశక్తి ముందు కార్మిక వ్యతిరేక విధానాలు నిలవవని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శులు మల్లికార్జున్‌రావు, రమణమూర్తి, క్రిస్టోఫర్, కత్తర్ల రాములు, గట్టయ్య, హుమాయూన్, మాతంగి లింగయ్య, బందారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, వైస్ ప్రెసిడెంట్ పీతంబరం, ఆల్బర్ట్, మధుసూదన్, ఎం. శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు మంద నర్సింహారావు, విజయగిరి శ్రీనివాస్, వై.వి. రావు తదితరులు పాల్గొన్నారు.

# నేరం చేస్తే శిక్ష పడుతుందని నిందితుల్లో భయం కలగాలి

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



హన్మకొండ జిల్లా ప్రతినిధి జూన్ 30 ( విజన్ ఆంధ్ర ) : నేరం చేస్తే కోర్టులో శిక్ష పడుతుందని భయాన్ని నిందితులను కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో నిందితులు పాల్పడిన నేరాలను కోర్టు నిరూపించి నేరస్థులకు శిక్ష పడటంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో పాటు దర్యాప్తు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందిస్తూ మంగళవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గత ఏడాది జూలై నుండి నేటి వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 41 కేసుల్లో నిందితులు పాల్పడిన నేరాలకు కోర్టులో శిక్షలు విధించడం జరిగింది. ఇందులో ప్రధానం చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన జంట హత్యల కేసులో నిందితుడికి కోర్టు ఉరిశిక్ష విధించడం జరిగింది. వీటితో పాటు యావజ్జీవ కారాగార శిక్షలతో పాటు 20 ఏళ్ల కఠిన శిక్షలు కూడా విధించడం జరిగిందని, ఇన్ని కేసుల్లో నిందితులకు శిక్షలు పడటంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కృషి అభినందనీయమని, దీనితో నేరాలు నిరూపించపబడి నిందితులకు శిక్షలు పడటంలో వృద్ధి శాతమ ఏడు శాతానికి పెరిగిందని. ఇటీవల నిర్వహించిన లోక్ అదాలత్‌లోను అధికారులు అత్యధిక కేసులను పరిష్కరించారని, ఇదే రీతిలో రాబోవు రోజుల్లో మరిన్ని కేసుల్లో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని, కేసులను నమోదు , దర్యాప్తు చేయడం మాత్రమే కాదు నిందితులకు శిక్ష పడ్డప్పుడే పోలీసులకు గుర్తింపు వుంటుందని. శిక్ష పడినప్పుడే నేరాల తగ్గే అవకాశం వుంటుందని. ప్రధానంగా కేసులు తుది దశ వరకు వచ్చేవరకు, నిందితులకు శిక్షలు ఖరారు అయ్యేందుకు పోలీసులు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేయాలని సిపి తెలిపారు.

అనంతరం సిపి చేతుల మీదుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరక్టర్ రాము, ఏసిపిలు డేవిడ్‌రాజు, సతీష్‌బాబు, సదయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీనివాస్, సంతోషి, రవి కిరణ్, హరిచంద్ర ప్రసాద్, బృందా దేవి, దుర్గాబాయి, రాజమల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవీందర్ రావు, కిరణ్ కుమార్, నీజర, ఇన్స్పెక్టర్లు సంజీవ్ రావు, మల్లయ్యతో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# అభివృద్ధికి అడ్డుపడుతున్న బీజేపీ...

**- బీజేపీ నాయకులు ఎమ్మెల్యే కు క్షమాపణ చెప్పాలి**

**- మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 30,(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల నియోజకవర్గం లో అభివృద్ధిని ఓర్వలేక బీజేపీ కార్పొరేటర్ లు, నాయకులు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్, కార్పొరేటర్ లు స్రవంతి , హరికృష్ణ ,పట్టణ మహిళా అధ్యక్షురాలు హేమలత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మహా ప్రస్థానంలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం మరియు నగర అభివృద్ధిని బీజేపీ నాయకులు , కార్పొరేటర్లు ఓర్వలేకపోతున్నారని, కావాలనే మున్సిపల్ అజెండా పూర్తి కాక ముందు బైకాట్ చేసి గొడవ సృష్టించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి జరుగుతుందని అంటున్న బిజెపి నాయకుల తీరు హాస్యాస్పదమన్నారు. దేశంలోని రాష్ట్రాల అభివృద్ధికి బీజేపీ ఎందుకు సమన్వయం పాటించడం లేదని ప్రశ్నించారు. కార్పొరేషన్ లోని 60 డివిజన్ లలో జరుగుతున్న అభివృద్ధిలో వివక్ష లేదన్నారు. కాలేజీ రోడ్డులోని మహా ప్రస్థానంలో దోపిడి జరుగుతుందని, తప్పుడు ఆరోపణ చేసిన బీజేపీ నాయకులు తక్షణమే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బీజేపీ కార్పొరేటర్ లు, నాయకులకు పట్టణం లో అభివృద్ధి జరగడం ఇష్టం లేదని, ప్రజలు అభివృద్ధి ని కోరుకుంటున్నారని, ఎవరు ఏవిధంగా ఆరోపణలు చేసిన అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. అభివృద్ధికి అడ్డు వస్తే సాహించేది లేదని సూచించారు. తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చిన ఆకాంక్ష



హైదరాబాద్/విద్యానగర్ : శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ప్రతి నెల నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా నేడు మంగళవారం నాడు విద్యానగర్ లో సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి. పేదలకు,పారిశుధ్య కార్మికులకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ సంస్థ నిర్వహించే అనేక సేవా కార్యక్రమాల్లో అన్న దానం ఎక్కువగా చేస్తుంటామని అన్నారు. పేదల ఆకలి తీర్చటం తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రమణ,మాధవి,తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**- మాజీ తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి**



చౌటకూర్ జూన్ 30 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండలంలోని బొమ్మారెడ్డిగూడెం గ్రామంలో భవానీ మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు శాలువాతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆయన భవానీ మాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మఠం బిక్షపతి మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతన ద్వారానే మానవుడికి సంపూర్ణ మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని సూచించారు. నేటి యాంత్రిక జీవన విధానంలో ఒత్తిడితో సతమతమవుతున్న మనిషికి ఆధ్యాత్మికత ఒక సంజీవనిలా పనిచేస్తుందని పేర్కొన్నారు. నిష్కల్మషమైన భక్తితో అమ్మవారిని ఆరాధిస్తే కోరిన కోరికలు నెరవేరడంతో పాటు లౌకిక బాధల నుంచి విముక్తి లభిస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఆలయ ఉత్సవాలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలవడంతో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. సమస్త మానవాళి సుఖశాంతులతో ఉండాలని, బొమ్మారెడ్డిగూడెం గ్రామం పాడిపంటలు, సిరిసంపదలు, ఆరోగ్యంతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువత రాష్ట్ర నాయకుడు పి. ఉదయ్ భానుమోహన్, సర్పాప నాయక్, రమేష్, ఎం. జయరాం, బసం రెడ్డి, నగేష్, చంద్రశేఖర్ గౌడ్, ప్రవీణ్, తిలక్ తదితర నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఐటిడిఏ పీవో బి. రాహుల్‌కు సన్మానం

**- గిరిజన ప్రాంతంలో ప్రత్యేక వైద్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం పీవో**



భద్రాచలం, జూలై 01(విజన్ ఆంధ్ర) : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి. రాహుల్‌ను ఘనంగా సన్మానించారు. దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్టు ఆఫీసర్‌గా జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ట్రైబల్ వెల్ఫేర్ మ్యూజియం స్థాపన, విద్యా మరియు వైద్య రంగాల్లో వినూత్న కార్యక్రమాలు చేపట్టడం ద్వారా రాహుల్ విశేష సేవలు అందించారని రెడ్ క్రాస్ ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా. ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ, గిరిజన సంక్షేమం కోసం నిర్వహించిన అంధత్వ నివారణ, కేన్సర్ నిర్ధారణ శిబిరాలకు ఐటిడిఏ సహకారం అందిందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా సుమారు 2,500 మందికి కంటి ఆపరేషన్లు, 400 మందికి కేన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాల విస్తరణలో భాగంగా పాల్వంచలో రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించినట్లు వెల్లడించారు. ఆ స్థలంలో ప్రత్యేక వైద్య కేంద్రం ఏర్పాటు చేసి, ఉచిత కేన్సర్ నిర్ధారణ సేవలు, డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీనిపై స్పందించిన ప్రాజెక్టు ఆఫీసర్ బి. రాహుల్ అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్.ఎల్. కాంతారావు, డా. ఎం.వి. కోటిరెడ్డి, డా. భాను ప్రసాద్, రొటేరియన్ కె. అబ్రహాం, లయన్ గాదె మాధవరెడ్డి, లయన్ చావా లక్ష్మీనారాయణ, డా. పి. రాజశేఖర్, వి. కామేశ్వరరావు, లయన్ వై. సూర్యనారాయణ, రొటేరియన్ జి. రాజారెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు, మొబైల్ మాయలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం



**- విచ్చలవిడి జీవనశైలితో లక్ష్యం కోల్పోతున్న తరం**

**- యువతను మార్చేదెవరు అంటున్న తల్లిదండ్రులు, మేధావులు**

**ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రతినిధి,30 (విజన్ ఆంధ్ర):**

*ఒకప్పుడు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన యువత ఇప్పుడు విచ్చలవిడి జీవనశైలితో దారి తప్పుతోంది. మత్తు పానీయాలకు బానిసలుగా మారడం, స్మార్ట్ ఫోన్లకు అతుక్కుపోయి గంటల తరబడి కాలం వృథా చేయడం, భవిష్యత్తుపై సరైన కార్యాచరణ లేకపోవడం ప్రస్తుత తరం యువతను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్యలుగా మారాయి. దీంతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని సామాజికవేత్తలు, మానసిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.*

జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలిశాయి. చట్టబద్ధమైన మద్యం దుకాణాలతో పాటు అనధికార షాపులు యువతను మత్తు వైపు ఆకర్షిస్తున్నాయి. 18 ఏళ్లు నిండని బాలురు సైతం సులభంగా మద్యం, గుట్కా, సిగరెట్లకు అలవాటు పడుతున్నారు. స్నేహితుల ఒత్తిడి, కుటుంబ సమస్యలు, నిరుద్యోగం, ప్రేమ వైఫల్యాలు యువతను మత్తు పానీయాల వైపు నడిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం కూడా యువతలో గణనీయంగా పెరిగిందని పోలీసు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**స్మార్ట్ ఫోన్.. జీవితాలను నాశనం చేస్తున్న సాధనం**

చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు యువత ప్రపంచాన్ని మరిచిపోతోంది. యూట్యూబ్ షార్ట్స్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, ఫ్రీ ఫైర్, పబ్జీ లాంటి గేమ్‌లకు గంటల తరబడి సమయం కేటాయిస్తున్నారు. ఆన్‌లైన్ క్లాసుల పేరుతో తల్లిదండ్రులు ఫోన్లు కొనివ్వడంతో పిల్లలు అదే అదనుగా తీసుకొని పూర్తిగా సోషల్ మీడియాకు బానిసలవుతున్నారు. దీని ప్రభావంతో చదువుపై శ్రద్ధ తగ్గడం, కంటి సమస్యలు, నిద్రలేమి, మానసిక ఒత్తిడి, చిరాకు వంటి సమస్యలు యువతలో పెరిగిపోతున్నాయి. అంతేకాకుండా ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీ గేమ్‌లకు అలవాటు పడి లక్షల రూపాయలు పోగొట్టుకొని అప్పుల పాలైన యువకుల ఉదంతాలు కూడా జిల్లాలో అనేకం వెలుగుచూస్తున్నాయి.

**లక్ష్యం లేని జీవితాలు.. పెరుగుతున్న నేరాలు**

డిగ్రీలు, పీజీలు చేసినా సరైన నైపుణ్యం లేక ఉద్యోగాలు రావడం లేదు. దీంతో చాలా మంది యువకులు "ఏం చేస్తాంలే" అనే నిర్లిప్తతతో కాలం వెళ్లదీస్తున్నారు. కష్టపడే తత్వం తగ్గి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో కొందరు నేరాల వైపు మళ్లుతున్నారు. చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాలు, గొడవలు, దాడుల కేసుల్లో యువత ప్రమేయం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

**మార్పు ఎక్కడ మొదలు?**

యువతను ఈ విష వలయం నుంచి బయటకు తీసుకురావాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం, ప్రభుత్వం అందరూ సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని



విద్యావేత్తలు సూచిస్తున్నారు.

1. తల్లిదండ్రుల పర్యవేక్షణ:లి పిల్లలకు కేవలం ఫోన్లు, బైకులు కొనివ్వడం కాదు, రోజులో కాస్త సమయం కేటాయించి వారితో మాట్లాడాలి. వారి సమస్యలు తెలుసుకోవాలి. స్నేహితులు ఎవరు, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారో గమనించాలి.
2. విద్యావ్యవస్థలో సంస్కరణలు:లి పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, స్కిల్ డెవలప్‌మెంట్ పాఠాలు చేర్చాలి. క్రీడలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, కళా కార్యక్రమాలను ప్రోత్సహించాలి.
3. ప్రభుత్వ చర్యలు:లి బెల్ట్ షాపులు, గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపాలి. విద్యాసంస్థల దగ్గర మత్తు పదార్థాల విక్రయాలు జరగకుండా నిఘా పెంచాలి. ప్రతి మండలంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, గ్రంథాలయాలు, ఆట స్థలాలు ఏర్పాటు చేయాలి. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై కఠిన నియంత్రణ విధించాలి.
4. సామాజిక బాధ్యత:లి గ్రామాల్లో యూత్ క్లబ్‌లు ఏర్పాటు చేసి యువతను సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లించాలి. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

మానసిక వైద్య నిపుణులు డా. రవికుమార్ మాట్లాడుతూ, "యువత మత్తుకు, ఫోన్‌కు బానిస కావడానికి ప్రధాన కారణం లక్ష్యం లేకపోవడం, ఒంటరితనం. వారికి సరైన కౌన్సెలింగ్ ఇచ్చి, ఏదైనా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకునేలా ప్రోత్సహించాలి. తల్లిదండ్రులు పిల్లలను తిట్టడం కాకుండా స్నేహితుల్లా మారి వారిని దారిలో పెట్టాలి" అని సూచించారు.

**గణాంకాలు ఏం చెబుతున్నాయి?**

- జిల్లాలో గత ఏడాది నమోదైన నేరాల్లో 18-25 ఏళ్ల వయస్సు వారి ప్రమేయం 42 శాతం.
- మత్తు పదార్థాల కేసుల్లో పట్టుబడ్డ వారిలో 60 శాతం మంది 30 ఏళ్లలోపు వారే.
- డీ-అడిక్షన్ సెంటర్లకు వస్తున్న వారిలో 70 శాతం మంది విద్యార్థులు, నిరుద్యోగ యువకులే.

మొత్తంగా చూస్తే, దేశ భవిష్యత్తుకు ఆయువు పట్టు అయిన యువశక్తి ఇలా దారి తప్పితే సమాజ పురోగతి కుంటుపడుతుంది. ఇప్పటికైనా అన్ని వర్గాలు మేల్కొని యువతను సరైన మార్గంలో నడిపించకపోతే రేపటి తరం అంధకారంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని మేధావులు హెచ్చరిస్తున్నారు.

# పేట తహసీల్దారుపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు



నారాయణపేట , జూన్ 30 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట పట్టణ, మండల పరిధిలో జరుగుతున్న అక్రమ మైనింగ్, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, తహసీల్దార్‌పై వచ్చిన అక్రమ వసూళ్ల ఆరోపణలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంకకు నారాయణపేట పత్రికా ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు మంగళవారం ఫిర్యాదు చేశారు. నారాయణపేట మండల పరిధిలోని ప్రభుత్వ గుట్టల్లో పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ జరుగుతుందని దీనికి తాసిల్దార్ సహకారం ఉండటంతో టిప్పర్ యజమానులు రెచ్చిపోతున్నారని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ప్రభుత్వ అవసరాల కోసం మొరం తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు ఈ అక్రమ కార్యకలాపాలకు సంబంధించి తహసీల్దార్ కార్యాలయం నుంచి అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై పలుమార్లు తహసీల్దార్ కి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న వారికి పరోక్షంగా సహకరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల అక్రమ మైనింగ్ జరుగుతున్న విషయాన్ని తహసీల్దార్ కి తెలియజేయగా సంబంధిత అధికారులతో చర్యలు తీసుకుంటామని చెప్పిన అనంతరం మైనింగ్ నిర్వహిస్తున్న వారికి సమాచారం చేరడంతో, సమాచారం ఇచ్చిన విలేకరులపై దాడి చేయడానికి ప్రయత్నించిన సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ఈ సంఘటన వెనుక తహసీల్దార్ పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అని విలేకరులు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. సర్వే నంబర్ 14లో ఉన్న సుమారు ఒక ఎకరం ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్నట్లు సమాచారం అందించినప్పటికీ, సంబంధిత వారిపై చర్యలు తీసుకోకుండా వారికి అనుకూలంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, భూ రికార్డులు, భూముల సంబంధిత వ్యవహారాల్లో మధ్యవర్తుల ద్వారా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే సమాచారం కూడా మాకు అందింది. ఈ ఆరోపణలన్నింటిపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. నారాయణపేట తహసీల్దార్‌పై వచ్చిన అక్రమ వసూళ్లు, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, అక్రమాలకు సహకరించారనే ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ కోరారు. అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టులకు రక్షణ కల్పించి, వారిపై దాడులకు పాల్పడిన వారిపై తమరు ఈ ఫిర్యాదును అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని వినయపూర్వకంగా వారు కలెక్టర్ ను కోరారు. అనుమతి లేకుండా మొరం తరలిస్తున్న వాటికి సంబంధించిన వివరాలు తహసిల్దార్ కి తెలపడం వల్ల టిప్పర్ ఓనర్ వల్లంపల్లి దొబ్బలి రాజు,ఇటాచి ఓనర్ రాజు నాయక్,సురేష్ నాయక్,విజయ్ అనే వ్యక్తులు విలేఖరుల ఇంటికి సోమవారం సాయంత్రం 7 గంటలకు వచ్చి గొడవ చేశారు. వాహనాలను నువ్వే విడిపించాలి తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ చెప్పారు. పట్టించిన నువ్వే వచ్చి చెప్తే వదిలేస్తా అన్నాడు అని మా వెంట రా అని గొడవ చేశారు. ఎస్ఐ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా పోలీసులను పంపడం తో వెళ్లి పోయారు. ఇంటిపై దాడికి పాల్పడ్డ వారిపై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. తహసిల్దారే స్వయంగా మట్టి మాఫియా కి లీక్ చేయడం పై కలెక్టర్ కి తహసిల్దార్ చేస్తున్న అక్రమాలపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

# కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జూలై 4న స్పాట్ కౌన్సిలింగ్



కొత్తగూడెం బ్యూరో, జూలై 01(విజన్ ఆంధ్ర) : కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి జూలై 4, 2026న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ తెలిపారు. పాలీసెట్2026 ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులతో పాటు పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు జూలై 1 నుంచి 3వ తేదీ వరకు సాయంత్రం 4 గంటలలోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు పత్రంతో పాటు అన్ని విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను సమర్పించాలని తెలిపారు. అలాగే స్పాట్ అడ్మిషన్ల రోజున ఒరిజినల్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ తో పాటు అవసరమైన ఇతర ఒరిజినల్ ధ్రువపత్రాలను తీసుకురావాలని సూచించారు. అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాల కోసం నేరుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# పదవీ విరమణ పొందిన వైద్య సిబ్బందికి సన్మానం

**- జనరిక్ మందులు, టీబీ నిర్మూలనపై అవగాహన**

కొత్తగూడెం బ్యూరో, జూలై 01(విజన్ ఆంధ్ర) : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన వైద్య సిబ్బందికి సన్మానం, జనరిక్ మందులపై అవగాహన కార్యక్రమం, అలాగే టీబీ ముక్త్ భారత్ జనజాతి అభియాన్ కార్యక్రమాల సమీక్ష నిర్వహించారు.

**పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఘన సన్మానం**

36 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించిన ముగ్గురు ఉద్యోగులను డీఎంహెచ్‌ఓ డా. తుకారాం రాథోడ్ ఘనంగా సన్మానించారు. ప్రతి నెల పదవీ విరమణ పొందుతున్న వైద్య మరియు ఆరోగ్య శాఖ ఉద్యోగులను జిల్లా కేంద్రంలో సన్మానించే నూతన సంప్రదాయానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకోవాలని, వ్యాయామం, యోగా, సమతుల్య ఆహారం, మానసిక ప్రశాంతతతో జీవించాలని సూచించారు.



**జనరిక్ మందులపై అవగాహన**

సమగ్ర అభివృద్ధి వేదిక నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎంహెచ్‌ఓ జనరిక్ మందులపై అవగాహన కల్పించారు. జనరిక్ మందులు కూడా బ్రాండెడ్ మందుల మాదిరిగానే నాణ్యత, భద్రత, ప్రభావాన్ని కలిగి ఉంటాయని వివరించారు. వైద్యుల సూచన మేరకే మందులు వాడాలని, స్వయంగా మందులు తీసుకోవడం నివారించాలని సూచించారు. అలాగే సమతుల్య ఆహారం, క్రమానుగత ఆరోగ్య పరీక్షలు, వ్యాయామం ప్రాముఖ్యతను వివరించారు.

**టీబీ ముక్త్ జనజాతి అభియాన్ పురోగతి సమీక్ష**

గిరిజన ప్రాంతాల్లో టీబీ నిర్మూలన లక్ష్యంగా ఇంటింటి సర్వేలు, యాక్టివ్ కేస్ ఫైండింగ్ , ఛాతీ ఎక్స్‌రేలు, కఫ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందస్తు నిర్ధారణ, పూర్తి చికిత్స, ప్రజల్లో అవగాహన ద్వారా టీబీ రహిత గిరిజన సమాజ నిర్మాణమే లక్ష్యమని డీఎంహెచ్‌ఓ డా. తుకారాం రాథోడ్ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, భాగస్వామ్య సంస్థలు సమన్వయంతో పనిచేస్తే టీబీ నిర్మూలన లక్ష్యాన్ని త్వరగా సాధించవచ్చని తెలిపారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.